
News Daily
ఎడిటర్ :
B. ఉపేందర్
cknews7484@gmail.com
Visit in : www.cknewstv.in

# CK NEWS చంద్ర కాంత్
తెలుగు దినపత్రిక

Website cknewstv.in

సంపుటి : 04 | సంచిక :358 | ఖమ్మం | శనివారం ఫిబ్రవరి 7, 2026 | CK NEWS | పేజీలు : 08

Hyderabad, Karimnagar, Khammam, Nalgonda, Nizamabad, Warangal, Mahabubnagar. Rangareddy, Medak, Adilabad




# ఇష్టం లేనప్పుడు చెప్పలేం

- గర్భం కొనసాగించాలని ఎలా అంటాం
- మైనర్ కేసులో సుప్రీం కోర్టు

2

: అవాంఛిత గర్భధారణకు సంబంధించి సర్వోన్నత న్యాయస్థానం కీలక వ్యాఖ్యలు చేసింది. ఇష్టం లేకుండా గర్భం కొనసాగించాలని ఏ మహిళను ఒత్తిడి చేయలేమని స్పష్టం చేసింది. మైనర్‌గా ఉన్నప్పుడు గర్భవతి అయిన ఓ అమ్మాయి 30 వారాల గర్భాన్ని వైద్యపరంగా తొలగించేందుకు అనుమతినిస్తూ కోర్టు ఈ వ్యాఖ్యలు చేసింది. ఆమె కేసులో గర్భవిచ్ఛిత్తికి నిరాకరిస్తూ బాంబే హైకోర్టు ఇటీవల ఇచ్చిన ఆదేశాలను సుప్రీం ధర్మాసనం తాజాగా పక్కనపెట్టింది.

# కాంగ్రెస్‌ను గెలిపిస్తేనే అభివృద్ధి

## నిజామాబాద్ రైతుల పోరాటం ఆదర్శం

## కేసీఆర్‌కు దత్తపుత్రుడిగా మారిన కిషన్ రెడ్డి

## అందుకే కేసీఆర్, కేటీఆర్‌ను కాపాడుతున్నాడు

- కాళేశ్వరంపై సీబీఐ విచారణకు ఆదేశించినా పట్టించుకోని కేంద్రం
- ధర్మపురి అర్వింద్ జిల్లాకు ఒరిగింది శూన్యం
- బీజేపీ, బీఆర్ఎసన్ను నమ్ముకుంటే నట్టేట ముంచుతారు
- మున్సిపల్ ఎన్నకల్లో కాంగ్రెస్ ను గెలిపిస్తేనే అభివృద్ధి సాధ్యం
- నిజామాబాద్ పర్యటనలో సీఎం రేవంత్ రెడ్డి

బీఆర్ఎస్ నేత కేసీఆర్, కేంద్ర మంత్రి కిషన్ రెడ్డిపై తీవ్ర విమర్శలు చేశారు సీఎం రేవంత్‌రెడ్డి.కేసీఆర్ కు కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి దత్తపుత్రుడు ..కిషన్ రెడ్డి కల్వకుంట్ల కిషన్ రావుగా మారారని అన్నారు. దత్తపుత్రుడు కిషన్ రెడ్డి, దొంగ పుత్రుడు కేటీఆర్ కలిసి కేసీఆర్ ను కాపాడుతున్నారుని ఆరోపించారు. కాళేశ్వరం కేసు సీబీఐ కి ఇస్తే 48 గంటల్లో కేసీఆర్ ను జైల్లో పెడతా మన్న కిషన్ రెడ్డి.. కాళేశ్వరం కేసును బీజేపీ ఎందుకు ముందుకు సాగనీయడం లేదు.. సీబీఐ విచారణ చేయాలని కోరినా ఇప్పుడు ఎందుకు చేయటం లేదని ప్రశ్నించారు. కేసీఆర్, హరీష్ రావును ఎప్పుడు అరెస్ట్ చేస్తారో కిషన్ రెడ్డి చెప్పాలన్నారు.



## రేవంత్‌పై ఎన్నికల పిటిషన్

రేవంత్ అభ్యర్థనను హైకోర్టు తిరస్కరణ

2



# 6 గ్యారంటీల్లో ఒక్కటైనా అమలు చేశారా?

అడ్డగోలు హామీలిచ్చి గద్దెనెక్కిన తరువాత కాంగ్రెస్ నాయకులు ప్రజలను మోసం చేస్తున్నారని భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు, సిరిసిల్ల ఎమ్మెల్యే కేటీఆర్ విమర్శించారు. ఆరు గ్యారంటీల్లో ఒక్కదాన్నైనా అమలు చేశారా అని ప్రశ్నించారు. మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా శుక్రవారం రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ పట్టణంలోని తిప్పాపూర్, అమరవీరుల స్తూపం, తెలంగాణ కూడలి వద్ద కార్నర్ సమావేశాల్లో ఆయన పాల్గొన్నారు. వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ గతంలో ఎన్నికల సందర్భంగా రాసిచ్చిన ఆరు గ్యారంటీల బాండ్ పేపరును కేటీఆర్ చదివి మాట్లాడారు. 'ఈసారి తనకు ఓటు వేయకుంటే చనిపోతానని.. నాలుగుసార్లు ఓడిపోయానని సానుభూతి డైలాగులు కొట్టి ఆది శ్రీనివాస్ ఎమ్మెల్యేగా గెలిచారు. ఆ తరువాత హామీలను మరిచిపోయారు. పదేళ్ల భారాస పాలనలో వేములవాడ పట్టణంలో 2

## కాంగ్రెస్‌కు తగిన గుణపాఠం నేర్పాలి

## ఎన్నికల ప్రచారంలో కేటీఆర్



# భారీ ఎన్‌కౌంటర్

- ఏడుగురు మావోయిస్టులు, ఓ కమాండో కానిస్టేబుల్ మృతి
- మృతుల్లో మావోయిస్టు పార్టీ వెస్ట్ సబ్ జోనల్ బ్యూరో కార్యదర్శి పడ్కల్ స్వామి

ఛత్తీస్‌గఢ్ రాష్ట్రం బీజాపుర్-మహారాష్ట్రలోని గడ్చిరోలి జిల్లాల సరిహద్దు గడ్చిరోలిలోని అబూజ్‌మడ్ అడవుల్లో గురువారం నుంచి జరిగిన భారీ ఎన్‌కౌంటర్లో ఏడుగురు మావోయిస్టులు మృతి చెందారు. మృతుల్లో మావోయిస్టు పార్టీ వెస్ట్ సబ్ జోనల్ బ్యూరో కార్యదర్శిగా ఉన్న లోకేటి చందర్‌రావు ఎలియాస్ ప్రభాకర్ ఎలియాస్ పడ్కల్ స్వామి(57) ఉన్నాడు. ఈ ఘటనలో సీ-60 కమాండో కానిస్టేబుల్ దీపక్ చిన్న మదళివి మంద్రా (38) ప్రాణాలు కోల్పోయారు. ఘటన స్థలంలో నలుగురు పురుషులు, ముగ్గురు మహిళా మావోయిస్టుల మృతదేహాలను బలగాలు స్వాధీనం 2



# టాలీవుడ్ ఎలాంటి సాయం కోరినా ప్రభుత్వం చేస్తుంది

- సినీ పరిశ్రమలోని సమస్యల పరిష్కారం కోసం దిల్ రాజు మాతో మాట్లాడుతుంటారు: మల్లు భట్టి విక్రమార్క
- సినీ రంగ అభివృద్ధిపై సలహాలు, సూచనలు ఇస్తుంటారన్న ఉప ముఖ్యమంత్రి
- గద్దర్ అవార్డుల వేడుకను దిల్ రాజు బాధ్యతాయుతంగా తీసుకున్నారని వ్యాఖ్య

2

# 3 వారాల్లోపు నిర్ణయం తీసుకోండి

## లేదంటే కోర్టు ధిక్కరణ కింద చర్యలకు ఉపక్రమిస్తాం

- ఫిరాయింపు ఎమ్మెల్యేల అనర్హతపై విచారణ.. తెలంగాణ స్పీకర్‌కు సుప్రీంకోర్టు తుది గడువు
- ఫిరాయింపు ఎమ్మెల్యేల అనర్హతపై స్పీకర్‌కు చివరి అవకాశం
- నిర్ణయం తీసుకునేందుకు మూడు వారాల గడువు
- గడువులోగా తేల్చుకుంటే కోర్టు ధిక్కరణేనని హెచ్చరిక
- బీఆర్ఎస్ పిటిషన్‌పై విచారణ జరిపిన సుప్రీం ధర్మాసనం

2



# పాక్‌లో మారణహోమం

## •ఇస్లామాబాద్‌లో మసీదు వద్ద ఆత్మాహుతి దాడి •31 మంది దుర్మరణం

ఇస్లామాబాద్: పాకిస్థాన్ మరోసారి రక్తసిక్తమైంది. ఆ దేశ రాజధాని ఇస్లామాబాద్‌లో ఓ మసీదు లక్ష్యంగా శుక్రవారం ఆత్మాహుతి దాడి చోటుచేసుకుంది. ఈ ఘటనలో 31 మంది మృత్యువాతపడ్డారు. 169 మంది గాయపడ్డారు. ఇస్లామాబాద్‌లోని తర్లాయి ప్రాంతంలో ఖదీజతుల్ కుబ్రా అనే షియా మసీదు ఉంది. పోలీసులు, పలువురు ప్రత్యక్ష సాక్షుల కథనం ప్రకారం- శుక్రవారం ప్రార్థనలు జరుగుతుండగా ఆ మసీదు వద్దకు ఓ ఆత్మాహుతి బాంబర్ వచ్చాడు. అతణ్ని గేటు వద్దే భద్రతాసిబ్బంది ఆపగా, తనను తాను పేల్చేసుకున్నాడు. పేలుడు తీవ్రతకు పలువురి అవయవాలు తెగిపడ్డాయి. మృతదేహాలు చెల్లాచెదురుగా ఎగిరిపడ్డాయి. పోలీసులు, ఇతర సిబ్బంది అక్కడికి చేరుకొని.. గాయపడ్డవారిని ఆసుపత్రులకు తరలించారు. ఆత్మాహుతి బాంబర్ తొలుత కాల్పులు జరిపి, తర్వాత తనను తాను పేల్చేసుకున్నాడని మరో ప్రత్యక్ష సాక్షి తెలపడం గమనార్హం. తమ ప్రమేయం లేదన్న టీటీపీ: ఆత్మాహుతి దాడి తమ పనేనని ఇప్పటివరకూ ఉగ్రవాద సంస్థలేవీ ప్రకటించలేదు. ఆత్మాహుతి బాంబర్ విదేశీయుడని పోలీసువర్గాలు చెబుతున్నాయి. అతడికి తెహ్రీక్-ఎ-తాలిబన్ పాకిస్థాన్ (టీటీపీ)తో సంబంధాలున్నట్లు అనుమానిస్తున్నాయి. దాడిలో తమ ప్రమేయం లేదని టీటీపీ స్పష్టంచేసింది. రెండు రోజుల పర్యటన నిమిత్తం ఉజ్బెకిస్థాన్ అధ్యక్షుడు షవ్కత్ మిర్జియోయెవ్ గురువారం 2



# ఇష్టం లేకుండా గర్భం కొనసాగించాలని మహిళను ఒత్తిడి చేయలేం

మహారాష్ట్రకు చెందిన ఓ మైనర్ అమ్మాయి.. స్నేహితుడితో సంబంధం కారణంగా కొన్ని నెలల క్రితం గర్భం దాల్చింది. అప్పుడు ఆమె వయసు 17ఏళ్లు కాగా.. ప్రస్తుతం ఆమె వయసు 18 సంవత్సరాల నాలుగు నెలలు. ఇప్పుడు ఆమె 30 వారాల గర్భిణి. ఈ క్రమంలో గర్భవిచ్ఛిత్తి కోసం అమ్మాయి తొలుత బాంబే హైకోర్టును ఆశ్రయించగా.. తొలగింపు నిబంధనల (మెడికల్ టెర్మినేషన్ ఆఫ్ ప్రెగ్నెన్సీ చట్టం) ప్రకారం గడువు మించిపోవడంతో కోర్టు అందుకు నిరాకరించింది. అనంతరం ఈ అంశం సుప్రీం కోర్టుకు చేరింది.

ఈ పిటిషన్‌పై జస్టిస్ బీవీ నాగరత్న, జస్టిస్ ఉజ్జల్ భుయాన్‌తో కూడిన సుప్రీం ధర్మాసనం విచారణ చేపట్టింది. గర్భిణీ నిర్ణయానికి తగిన ప్రాధాన్యం ఇవ్వాలని, ముఖ్యంగా గర్భధారణ కొనసాగింపుపై అయిష్టత వ్యక్తం చేసిన పరిస్థితుల్లో ఆమె స్వేచ్ఛకు వదలివేయాలని సూచించింది. అయితే, ఈ కేసులో పిండం కూడా ఒక ప్రాణమే అయినప్పటికీ.. మరో మార్గం లేదని పేర్కొంది. ఎంటీపీ చట్టం ప్రకారం గడువు ముగిసినప్పటికీ గర్భవిచ్ఛిత్తి జరుగుతున్న సందర్భాలు అనేకం ఉన్నాయని సుప్రీం ధర్మాసనం గుర్తుచేసింది.

ఇటువంటి సందర్భాల్లో బాధితులు ఎక్కడికి వెళ్తారనే ప్రశ్నను ధర్మాసనం లేవనెత్తింది. నకిలీ, అనధికార వైద్యుల వద్దకు వెళ్తారని.. అది మరింత ప్రమాదకరమని అభిప్రాయపడింది. ఈ కేసులో గర్భవిచ్ఛిత్తికి అనుమతించినా అమ్మాయికి ఎటువంటి ప్రమాదం ఉండదని వైద్యులు ఇచ్చిన నివేదికను పరిగణనలోకి తీసుకొన్న ధర్మాసనం తీర్పు వెలువరించింది.

# భారీ ఎన్‌కౌంటర్

-మొదటిపేజీ తరువాయి

చేసుకున్నాయి. మృతుల్లో రూ.25 లక్షల రివార్డు ఉన్న ప్రభాకర్‌తోపాటు అనిల్ కొవాచి, కామేశ్ పదం, భజ్నాథ్‌లను గుర్తించారు. మరో ముగ్గురిని గుర్తించే ప్రక్రియ జరుగుతోంది.

**ముగిసిన పద్కల్ స్వామి శకం**

ఎన్‌కౌంటర్‌తో మావోయిస్టు పార్టీలో పద్కల్ స్వామి శకం ముగిసింది. కామారెడ్డి జిల్లా సదాశివనగర్ మండలం ఇస్రోజివాడికి చెందిన పద్కల్ స్వామి 7వ తరగతి వరకు చదివి 1995లో పీపుల్స్‌వార్(ప్రస్తుత మావోయిస్టు)లో చేరారు. భార్య సులోచన ఎలియాస్ నవనీత, కుమారుడు రమేశ్, కుమార్తె లావణ్య సైతం మావోయిస్టుల్లో చేరడంతో పార్టీలో అరుదైన కుటుంబంగా ముద్రపడింది. 2016లో సులోచన అనారోగ్యంతో పార్టీలోనే చనిపోయారు. రమేశ్ ఉద్యమంలోనే గొట్ట బుజ్జి ఎలియాస్ కమలను వివాహం చేసుకోగా ఆమె అరెస్టయింది. లావణ్యనూ పోలీసులు అరెస్ట్ చేశారు. రమేశ్ 2నెలల క్రితం జనగామ పోలీసుల ఎదుట లొంగిపోయారు. ఆ సమయంలో అజ్ఞాతం వీడేందుకు ససేమిరా అన్న స్వామి తాజాగా జరిగిన ఎన్‌కౌంటర్‌లో మృతిచెందారు. అప్పట్లో సంచలనం...: స్వామి 1993 సెప్టెంబరులో నిజామాబాద్ జిల్లా జక్రాన్‌పల్లి మండలం పద్కల్‌లో జరిగిన ఎన్‌కౌంటర్‌లో తప్పించుకున్న తీరు అప్పట్లో ఒక సంచలనం. సిర్నాపల్లి దళం సమావేశం ముగించుకొని రాత్రివేళ ఒక ఇంట్లో సేద తీరుతున్న సమయంలో పోలీసులు చుట్టుముట్టడంతో ఇరువైపులా కాల్పులు చోటు చేసుకున్నాయి. ఇద్దరు మహిళా నక్సలైట్లు పోలీసులకు చిక్కారు. డిప్యూటీ కమాండర్ సంజీవ్ హతం కాగా.. ఇంట్లో స్వామితోపాటు గోపి, క్రాంతి మిగిలారు. రాత్రంతా కొనసాగిన కాల్పులు తెల్లవారుజామున ఆగిపోవడంతో పోలీసులు 4గంటల ప్రాంతంలో ఇంట్లోకి వెళ్లేందుకు ప్రయత్నించారు. అప్పుడు మావోయిస్టులు కాల్పులు జరపడంతో ఓ పోలీస్ మరణించాడు. పోలీసుల కాల్పుల్లో గోపికి తీవ్ర గాయాలయ్యాయి. మధ్యాహ్నం ఒంటిగంట ప్రాంతంలో డీఐజీ అక్కడికి చేరుకొని నక్సలైట్లను లొంగిపొమ్మని సూచించారు. క్రాంతి లొంగిపోయేందుకు ఇంటి నుంచి బయటికి వచ్చాడు. గోపీ తనను తాను కాల్చుకొని చనిపోగా.. స్వామి ఇంట్లోనే ఉండిపోయాడు. మరుసటి రోజు రాత్రి 7 గంటల సమయంలో పోలీసులు ఇంటికి నిప్పు పెట్టగా స్వామి తలుపు తెరుచుకొని మెట్ల దగ్గరికి చేరుకున్నాడు. అక్కడ పడి ఉన్న ఏకే-47ను తీసుకొని కాల్పులకు దిగడంతో పోలీసులు వెనక్కి తగ్గగా గోడ దూకి పారిపోయాడు. అదేరోజు రాత్రి ఒక ఇంట్లోకి వెళ్లి దాహం తీర్చుకుని చెత్తకుప్పలో దాక్కొన్నాడు. మూడోరోజు ఉదయం ఓ మహిళ ఆశ్రయం కల్పించడంతో రోజంతా ఆ ఇంట్లోనే ఉండి రాత్రి పారిపోయాడు. అలా తీవ్ర ఉత్కంఠ తర్వాత తప్పించుకోవడంతో అతడి పేరు పద్కల్ స్వామిగా మారిపోయింది.

# 3 వారాల్లోపు నిర్ణయం తీసుకోండి లేదంటే కోర్టు ధిక్కరణ కింద చర్యలకు ఉపక్రమిస్తాం

ఫిరాయింపు ఎమ్మెల్యేలపై అనర్హత వేటు వేయాలన్న పిటిషన్‌పై తెలంగాణ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్‌కు సుప్రీంకోర్టు చివరి అవకాశమిచ్చింది. ఈ అంశంపై మూడు వారాల్లోగా నిర్ణయం తీసుకోవాలని స్పష్టమైన గడువు విధించింది. నిర్ణీత గడువులోగా నిర్ణయం ప్రకటించకపోతే కోర్టు ధిక్కరణగా పరిగణించాల్సి ఉంటుందని తీవ్రంగా హెచ్చరించింది.

పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేలపై చర్యలు తీసుకోవాలని కోరుతూ బీఆర్ఎస్ దాఖలు చేసిన పిటిషన్‌పై జస్టిస్ సంజయ్ కరోల్, జస్టిస్ అగస్టీన్ జార్జ్‌ల ధర్మాసనం ఇవాళ విచారణ జరిపింది. అనర్హత పిటిషన్లపై నిర్ణయం తీసుకోవడంలో ఇప్పటికే స్పీకర్‌కు చాలా సమయం ఇచ్చామని గత విచారణలో వ్యాఖ్యానించిన కోర్టు, ఈసారి మరింత కఠినంగా వ్యవహరించింది. విచారణ సందర్భంగా ప్రభుత్వం తరఫున న్యాయవాది అభిషేక్ సింఘ్వీ వాదనలు వినిపించారు. ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్లపై స్పీకర్ గడ్డం ప్రసాద్ ఇప్పటికే విచారణ జరుపుతున్నారని కోర్టుకు తెలిపారు. ఒక ఎమ్మెల్యే పిటిషన్‌పై విచారణ పూర్తయిందని, మరో ఇద్దరిపై ప్రక్రియ కొనసాగుతోందని వివరించారు. మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో నిర్ణయం తీసుకోవడానికి మరింత సమయం కావాలని ఆయన కోరారు.ప్రభుత్వ న్యాయవాది అభ్యర్థనను పరిగణనలోకి తీసుకున్న ధర్మాసనం, తుది అవకాశంగా మూడు వారాల గడువు మంజూరు చేసింది. ఈ గడువు తర్వాత తదుపరి విచారణ జరుపుతామని పేర్కొంటూ, కేసును మూడు వారాలకు వాయిదా వేసింది.

# టాలీవుడ్ ఎలాంటి సాయం కోరినా ప్రభుత్వం చేస్తుంది

చిత్ర పరిశ్రమలోని సమస్యల పరిష్కారం కోసం ఫిల్మ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ (ఎఫ్‌డీసీ) ఛైర్మన్ దిల్ రాజు ఎప్పటికప్పుడు ప్రభుత్వంతో మాట్లాడుతుంటారని తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క అన్నారు. సినీ రంగ అభివృద్ధి కోసం ప్రభుత్వం తరపున ఎలాంటి కార్యక్రమాలు చేయాలన్నా సలహాలు, సూచనలు ఇస్తుంటారని, అందుకు ఆయనను అభినందిస్తున్నానని అన్నారు.తెలంగాణ గద్దర్ ఫిల్మ్ అవార్డ్స్ కమిటీ మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ, టాలీవుడ్ ఎలాంటి సాయం కోరినా తెలంగాణ ప్రభుత్వం చేస్తుందని హామీ ఇచ్చారు. తెలుగు చిత్ర పరిశ్రమకు ప్రభుత్వం ఎప్పుడూ అండగా ఉంటుందని అన్నారు. భారతీయ చలన చిత్ర పరిశ్రమకు హైదరాబాద్‌ను కేంద్రంగా చేయాలనేది తమ ప్రభుత్వం సంకల్పమని అన్నారు. ఈ మేరకు బ్లూప్రింట్ సిద్ధం చేశామని తెలిపారు.సినిమా రంగం ద్వారా సామాజిక సందేశాలు ఇవ్వడంతో పాటు వాణిజ్య పరంగా లబ్ధి పొందవచ్చని అన్నారు. చిత్ర పరిశ్రమ ద్వారా ఎంతోమందికి ఉపాధి కల్పించే అవకాశం ఉందని తెలిపారు. పరిశ్రమకు ఎలాంటి అవసరం వచ్చినా చేస్తామని ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి కోమటిరెడ్డి వెంకట రెడ్డి ప్రత్యేకంగా చెప్పమన్నారని తెలిపారు. వారు మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో ఉన్నందున వారి తరపున చెబుతున్నానని అన్నారు. గద్దర్ అవార్డుల వేడుకను దిల్ రాజు ఓ బాధ్యతగా స్వీకరించారని అన్నారు.

# అసమానతల ప్రపంచంలో అభివృద్ధికి చోటెక్కడా?

'సమాజం ఎంత అభివృద్ధి చెందితే, అసమానత అంత తగ్గాలి' అనేది సాధారణ అంచనా. కానీ 21వ శతాబ్దపు ప్రపంచ వాస్తవం దీనికి విరుద్ధంగా ఉంది. ప్రపంచ ఆర్థిక వ్యవస్థ అపూర్వంగా విస్త రించినప్పటికీ ఆదాయం, సంపద, అవకాశాలు, సాంకేతికత, రాజకీయ ప్రభావం ఇలా అన్ని రంగాల్లోనూ ధనికులు, పేదల మధ్య అంతరం విస్తరిస్తోంది.ఈ అసమానత కేవలం ఆర్థిక సమస్య మాత్రమే కాదు, ఇది సామాజిక న్యాయం, ప్రజాస్వామ్య స్థిరత్వం, మానవ గౌరవంతో ముడిపడిన మౌలిక సమస్య.. ఈ సమస్యలు తీరాలంటే ప్రపంచానికి మానవ గౌరవాన్ని నిలబెట్టే అభివృద్ధి నమూనా అవసరం..ప్రపంచ అసమానత తీవ్రతను గణాంకాలు స్పష్టంగా తెలియజేస్తున్నాయి. వరల్డ్ ఇన్‌ఈక్వాలిటీ రిపోర్ట్ ప్రకారం, ప్రపంచ జనాభాలోని 10 శాతం మంది, మొత్తం సంపదలో దాదాపు మూడు వంతులు కలిగి ఉన్నారు.. దిగువ 50 శాతం ప్రజల వద్ద స్వల్ప సంపద మాత్రమే ఉంది. ఇది మార్కెట్ శక్తుల సహజ ఫలితంగా కాకుండా, మూలధన ఆధారిత వ్యవస్థలు శ్రమ ఆధారిత ఆదాయాన్ని మించి వేగంగా పెరు గుతున్నదానికి సంకేతం.

థామస్ పికెట్టి పేర్కొన్నట్లుగా, మూలధన లాభాల వృద్ధి రేటు, ఆర్థిక వృద్ధి కంటే ఎక్కువగా ఉన్నంత కాలం అసమానత పెరుగుతూనే ఉంటుంది. ఆధునిక ఆర్థిక వ్యవస్థలో మూలధనం ప్రధాన శక్తిగా మారింది. భూమి, ఆస్తులు, పెట్టుబడులు కలిగినవారు తమ సంపదను తరతరాలుగా పెంచుకుంటున్నారు. ఇక ప్రపంచీకరణ, సాంకేతిక విప్లవం వంటివి అధిక నైపుణ్యం ఉన్నవారికి లాభం చేకూర్చగా, తక్కువ నైపుణ్యం ఉన్న కార్మికులను వ్యవస్థ నుంచి బయటకు నెట్టేస్తోంది. అనేక దేశాల్లో పన్ను విధానాలు అసమానతను తగ్గించడంలో విఫలమవుతున్నాయి. వినియోగ పన్నులు పేదల ఆదాయాన్ని కుదించగా, మూలధన లాభాలకు ఇచ్చే రాయితీలు ధనికులను మరింత బలపరుస్తున్నాయి. విద్య, ఆరోగ్యం వంటి మానవ మూలధన రంగాల్లో పెట్టుబడి లోపం సామాజిక అభివృద్ధిని పరిమితం చేస్తోంది.

పేదరికం చరిత్ర మానవ నాగరికత చరిత్రతో సమానంగా ఉండేంత పురాతనమైంది. వ్యవసాయం ప్రారంభమైన తర్వాత భూమి యాజమాన్యం కొద్దిమందిలోనే కేంద్రీకృతమైంది. సామంత విధానం, బానిస వ్యవస్థలు శ్రమ దోపిడీని వ్యవస్థీకృతం చేశాయి. పరిశ్రమల విప్లవం తరువాత ఉత్పత్తి పెరిగినా, లాభాలు మూలధన యజమానులకే చేరాయి. ఇక వలస పాలన దేశాల్లో స్థానిక ఆర్థిక వ్యవస్థలను నాశనం చేసి దీర్ఘకాలిక పేదరికానికి బీజం వేసింది. ఈ చారిత్రక కారణాలన్నీ కలిసి పేదరికాన్ని ఒక తాత్కాలిక సమస్యగా కాకుండా, వ్యవస్థాత్మక సమస్యగా మార్చాయి. పేదలు పేదరికం నుంచి బయటపడలేకపోవడానికి ప్రధాన కారణం అవకాశాలు లేకపోవడం. పేద కుటుంబాల్లో పుట్టినవారికి నాణ్యమైన విద్య, ఆరోగ్యం, సామాజిక, ఆర్థిక భద్రత లభించదు.. ఫలితంగా వారు తక్కువ ఆదాయ ఉపాధుల్లోనే పరిమితమవుతారు.. ఇది తరతరాలుగా కొనసాగుతూ 'పేదరిక చక్రం'గా మారుతుంది. కులం, లింగం, ప్రాంతీయ వివక్షలు ఈ పరిస్థితిని మరింత బలపరుస్తున్నాయి. అనధికార రంగాల్లో పనిచేసే కోట్లాది మంది భీమా, పెన్షన్ వంటి రక్షణ లేకుండా జీవిస్తున్నారు. అప్పుల ఉచ్చు కూడా పేదరికం నుంచి బయటపడే మార్గాన్ని మూసేస్తోంది.

భారతదేశం ప్రపంచంలో వేగంగా ఎదుగుతున్న ఆర్థిక వ్యవస్థగా గుర్తింపు పొందింది. తీవ్రమైన పేదరికం తగ్గిన ప్పటికీ, గ్రామీణ, పట్టణ విభజన, వ్యవసాయంపై అధిక ఆధారపడటం, విద్యా నాణ్యతలో వ్యత్యాసాలు ఈ సమస్యను తీవ్రతరం చేస్తున్నాయి. ప్రభుత్వం ఉపాధి హామీ పథకాలు, సంక్షేమ పథకాలు, ఆహార భద్రత పథకాల ద్వారా పేద రికాన్ని తగ్గించే ప్రయత్నం చేస్తోంది. ప్రపంచంలోని కొన్ని దేశాలు అసమానతను సమర్థవంతంగా ఎదుర్కొన్నాయి. నార్డిక్ దేశాలు అధిక పన్నులు వసూలు చేసి, ఉచిత విద్య, ఆరోగ్య సేవలు అందిస్తూ సమాన అవకాశాలను కల్పి స్తున్నాయి. బ్రెజిల్ వంటి దేశాలు పేద కుటుంబాలకు షరతు లతో నగదు సహాయం అందిస్తూ మానవ మూలధనాన్ని బలపరిచాయి. ఈ అనుభవాలు నేర్పేది ఏమిటంటే, మార్కెట్ వృద్ధితో పాటు బలమైన ప్రభుత్వ జోక్యం అవసరం. ప్రగతిశీల పన్నులు, సామాజిక భద్రత, మానవ మూలధనంలో పెట్టుబడి ఇవన్నీ కలిసి పనిచేయాలి. ప్రపంచంలో పేదరికం తగ్గాలంటే మానవ గౌరవాన్ని నిలబెట్టే అభివృద్ధి నమూనా అవసరం. పెరుగుతున్న అసమానత ఆధునిక ప్రపంచానికి అతిపెద్ద ముప్పుల్లో ఒకటి.. ఇది కేవలం ఆర్థిక గణాంకాల సమస్య కాదు.. ఇది సామాజిక స్థిరత్వం, ప్రజాస్వామ్య విశ్వసనీయత, మానవ గౌరవానికి సంబంధించిన సమస్య. సరైన పన్ను విధానం, నాణ్యమైన విద్య, ఆరోగ్యం, విస్తృత ఉపాధి అవకాశాలు, సమర్థవంతమైన సంక్షేమ వ్యవస్థలు అమలైతే అసమానతను తగ్గించవచ్చు. అభివృద్ధి కొద్దిమందికి మాత్రమే పరిమితమైతే అది నిజమైన అభివృద్ధి కాదు. సమానత్వం, న్యాయం, అవకాశాల సమాన పంపిణీతో కూడిన వృద్ధే సుస్థిరమైన అభివృద్ధి. అదే 21వ శతాబ్దపు నిజమైన విజయం.

## కాంగ్రెస్ను గెలిపిస్తేనే అభివృద్ధి

-మొదటిపేజీ తరువాయి

బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలు దొందు దొందే ..నిజామాబాద్ జిల్లాలో బీజేపీ, బీఆర్ ఎస్ లను గెలిపిస్తే అభివృద్ధి శూన్యం అన్నారు. బీజేపీనుంచి ఇద్దరు కేంద్ర మంత్రులన్నా.. నిధులు తెచ్చింది నిల్ అన్నారు. నిజామాబాద్ లో రెండుసార్లు బీఆర్ ఎస్ గెలిచినా మురికికూపం చేశారని విమర్శించారు సీఎం రేవంత్ రెడ్డి. అర్వింద్ ను ఎంపీగా గెలిపిస్తే నిజామాబాద్ ను స్మార్ట్ సిటీ ఎందుకు చేయలేదని ప్రశ్నించారు సీఎం రేవంత్‌రెడ్డి. నిజామాబాద్ జిల్లా అభివృద్దే లక్ష్యంగా కాంగ్రెస్ పనిచేస్తోందన్నారు సీఎం రేవంత్ రెడ్డి. మున్సిపాలిటీలు, కార్పొరేషన్లు గెలవాలంటే కాంగ్రెస్ ను గెలిపించుకోవాలన్నారు. అభివృద్దే లక్ష్యంగా నిజామాబాద్ జిల్లాలో అనేక సంక్షేమ కార్యక్రమాలకు శంకుస్థాపనలు చేశాం.. ఒక కార్పొరేషన్, ఏడు మున్సిపాలిటీలలోవెయ్యి కోట్లతో అభివృద్ధి పనులు చేస్తున్నామన్నారు సీఎం రేంత్ రెడ్డి.రూ.600కోట్లతో ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్‌నిర్మిస్తున్నామన్నారు. నిజామాబాద్ జిల్లా అభివృద్ధికి 100 శాతం సహకరిస్తా..నిధులిచ్చే బాధ్యత నాది.. నిజామాబాద్ ను అభివృద్ధి చేసే బాధ్యత నాది అని సీఎం రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారు.

## పాక్‌లో మారణహోమం

-మొదటిపేజీ తరువాయి

పాక్‌కు చేరుకున్నారు. ఆయన పర్యటన కొనసాగుతుండగానే ఇస్లామాబాద్‌లో ఈ దాడి జరగడం గమనార్హం. మరోవైపు- మసీదు వద్ద దాడిలో భారత్, అఫ్గానిస్థాన్‌ల ప్రమేయం ఉందని పాక్ రక్షణ మంత్రి ఖవాజా ఆసిఫ్ నిరాధార ఆరోపణలు చేశారు. వీటిని భారత్ నిర్ద్వంద్వంగా ఖండించింది.

# 6 గ్యారంటీల్లో ఒక్కటైనా అమలు చేశారా?

-మొదటిపేజీ తరువాయి

అనేక అభివృద్ధి పనులు జరిగాయి. రెండున్నరేళ్లలో ఆది శ్రీనివాస్ వేములవాడకు ఏం చేశారో చెప్పాలి. కాంగ్రెస్‌కు ఈ ఎన్నికల్లో తగిన గుణపాఠం నేర్పితే తప్ప గ్యారంటీలు అమలు కావు. పేదల ఖాతాలో ప్రధాని మోదీ రూ.15 లక్షలు వేస్తానన్నారు. ఎవరికైనా వేశారా? భాజపా ప్రతి ఎన్నికలోనూ కులం, మతం, దేవుడి పేరుతో ఓట్లు వేయించుకొని ప్రజలను మోసం చేస్తోంది. ఈ పార్లమెంటు నియోజకవర్గం నుంచి రెండోసారి ప్రాతినిధ్యం వహిస్తున్న కేంద్ర మంత్రి బండి సంజయ్ జిల్లా ప్రజలకు చేసిందేమీ లేదు. కాంగ్రెసోళ్లు మహిళలకు ఉచిత బస్సు అని చెప్పి.. పురుషుల వద్ద డబుల్ ఛార్జీలు వసూలు చేస్తున్నారు. ఈ ఎన్నికల్లో భారాస అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించాలి' అని కేటీఆర్ పిలుపునిచ్చారు. సమావేశంలో భారాస నియోజకవర్గ ఇన్‌ఛార్జి చల్మెడ లక్ష్మీనరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

# ఫోన్ ట్యాపింగ్ కేసులో అసలు నిందితులను కాపాడుతున్నారు



బిఆర్ఎస్ పాలనలో కేసీఆర్ కుటుంబం, మంత్రులు, ఎమ్మెల్యేలు చేసిన అవినీతిపై దర్యాప్తు చేస్తామని హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ, ఈ 26 నెలల పాలనలో ఏం చేసిందో చెప్పాలని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి డిమాండ్ చేసారు. నిన్న బహిరంగ సభలో చెప్పినట్టే, కాంగ్రెస్ చేసింది ఒక్కటే కొండను తొవ్వి ఎలుకను పట్టిందని అయన అన్నారు.

ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో కాంగ్రెస్ ప్రభుత్వం స్వయంగా ఏమి చెప్తుందో చూడాలి. హైకోర్టు జడ్జీల ఫోన్లు, సినిమా హీరోయిన్ల ఫోన్లు, పత్రిక యజమానులు, పత్రిక రిపోర్టర్లు, రాజకీయ పార్టీ నాయకుల ఫోన్లు ట్యాప్ చేశారని అధికారికంగానే చెప్తున్నారు. చివరకు హైకోర్టు జడ్జీల ఫోన్లు కూడా ట్యాప్ చేశారని బహిరంగంగా అంగీకరిస్తున్నారు. అంతేకాదు, కేసీఆర్ కుటుంబానికి సంబంధించిన అల్లుడి ఫోన్ కూడా ట్యాప్ చేశారని చెప్తున్నారు. ఇది నేను చెప్పడం కాదు కేసీఆర్ కూతురే స్వయంగా చెప్పిన మాట. ఇంటి అల్లుడి ఫోన్ కూడా ట్యాప్ చేసేంత దుర్మార్గపు పాలన బిఆర్ఎస్ హయాంలో కొనసాగిందని అయన అన్నారు.

ఇంత తీవ్రమైన ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో, ఎవరి ఆదేశాలతో ఈ పని జరిగిందో తెలంగాణ ప్రజలకు, వ్యవస్థకు అందరికీ తెలుసు. అయినా కూడా దీనిని ఒక సాధారణ పోలీస్ ఆఫీసర్ తప్పుగా చూపిస్తూ, నిజమైన నిందితులను కాపాడే ప్రయత్నం జరుగుతోందని ఆరోపించారు.

ఫోన్ ట్యాపింగ్ కేసులో రెండేళ్లుగా హడావుడి చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం, చివరకు తీసుకున్న ఏకైక చర్య ఏమిటంటే ఒక అధికారిని డీఎస్పీ స్థాయి నుంచి సీఐగా డిమోట్ చేయడమే. రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఈ 26 నెలల్లో హైకోర్టులో పిటిషన్లు, దర్యాప్తుల పేరుతో సీరియల్స్ కొనసాగించినప్పటికీ, సాధించిన 'గొప్ప విజయం' ఇదొక్కటేనని ఎద్దేవా చేశారు.

ఇప్పటికే 26 నెలలు పూర్తయ్యాయి, అయినా ఫోన్ ట్యాపింగ్ వంటి తీవ్రమైన అంశంలో నిజమైన బాధ్యులపై ఎలాంటి కఠిన చర్యలు లేవు. దీనికి కారణం కాంగ్రెస్ మరియు బిఆర్ఎస్ మధ్య ఉన్న రాజకీయ అవగాహన ఒప్పందమేనని అన్నారు.

రాహుల్ గాంధీ, మల్లికార్జున ఖర్గే, కేసీఆర్ మధ్య ఢిల్లీ స్థాయిలో ఒప్పందం, అండర్స్టాండింగ్ కుదిరింది కాబట్టే ఈరోజు తెలంగాణలో ఎవరి మీదా చర్యలు ఉండవని, అందుకే ఈ రెండు పార్టీలూ వాస్తవానికి ఒకటే పార్టీలు అని కిషన్ రెడ్డి స్పష్టం చేశారు.

పార్టీ ఫిరాయింపుల విషయంలో కూడా కాంగ్రెస్, బిఆర్ఎస్ మధ్య తేడా లేదని అన్నారు. ఈరోజు మున్సిపల్ కౌన్సిలర్గా, వైస్ చైర్మన్గా, మున్సిపల్ చైర్మన్గా బిఆర్ఎస్ నుంచి గెలిచిన వారు చివరకు కాంగ్రెస్ పార్టీలోకే వెళ్తున్నారని పేర్కొన్నారు.

హైదరాబాద్లోని జిహెచ్ఎంసి లాంటి రాష్ట్ర రాజధానిలో కూడా, బిఆర్ఎస్ తరఫున గెలిచిన మేయరు కాంగ్రెస్ పార్టీలో చేరిన ఉదాహరణ ప్రజల ముందే ఉందని గుర్తు చేశారు. అందువల్ల తెలంగాణ ప్రజలు ఆలోచన చేయాలని, బిఆర్ఎస్కు ఎందుకు ఓటు వేయాలి? కాంగ్రెస్కు ఎందుకు ఓటు వేయాలి? ఈ రెండు పార్టీలూ ఒకటే అన్న సత్యాన్ని ప్రజలు గుర్తించాలని కిషన్ రెడ్డి పిలుపునిచ్చారు.

## హాస్టల్ విద్యార్థులకు ఆరోగ్య పరీక్షలు..



**సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.** నాకులువంచ ప్రభుత్వ షెడ్యూల్డ్ కులాల సమీకృత బాలుర వసతి గృహం నాగులవంచలో వసతి గృహ విద్యార్థులకు వసతి గృహ సంక్షేమ అధికారి కొత్త వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో హాస్టల్ విద్యార్థులకు స్థానిక పీహెచ్సీ చింతకాని డాక్టర్ అల్తాఫ్ చే విద్యార్థులకు హెల్త్ క్యాంప్ నిర్వహించినారు ఈ కార్యక్రమంలో హాస్టల్ పిల్లలు 71 హాజరైనారు అందులో చిరు వ్యాధులు కలవారు 12 మందికి పరీక్షలు జరిపి మందులు ఇవ్వనైనది అనంతరం పిల్లలకి ఆరోగ్య విద్య ఈ సందర్భంగా డాక్టర్ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ చలికాలంలో తీసుకోవలసిన జాగ్రత్తలు మరియు వ్యక్తిగత పరిశుభ్రత పొడి బట్టలు వేసుకోవడం అదేవిధంగా చెడు అలవాట్లకు లోను కావద్దని ప్రభుత్వం కల్పిస్తున్న వసతి సౌకర్యాలను ఉపయోగించుకొని జీవితంలో ఉన్నత స్థాయికి చేరుకోవాలని విద్యార్థులను కోరినారు అదేవిధంగా విద్యార్థులతో కలిసి ఉదయం అల్పాహారం తీసుకోవడం జరిగింది

ఈ కార్యక్రమంలో పిహెచ్సి చింతకాని సూపర్వైజర్ కృష్ణారావు మాట్లాడుతూ కుష్టు వ్యాధి నిర్మూలన చికిత్స ఏ విధంగా చేసుకోవాలి శరీరంపై స్పర్శ లేని రాగి వర్ణపు మరియు చెమట పట్టని మచ్చలు శరీరం భాగంపై ఎక్కడ ఉన్నా వెంటనే దగ్గర్లోని అందుబాటులో ఉన్న ఆరోగ్య కేంద్రానికి చెప్పవలెనని జబ్బు ముదరక ముందే కుష్టు వ్యాధి ఏ దశలోనైనా పూర్తిగా నయం చేయవచ్చునని తెలియజేసినారు ఈనెల 13 వరకు కుష్టు వ్యాధి అవేర్నెస్ మీటింగులు మండలంలోని అన్ని గ్రామాలలో నిర్వహించడం జరుగుతున్నదని తెలియజేసినారు శిబిరం అనంతరం కిచెన్ చుట్టుపక్కల శుభ్రత ఎలా ఉన్నది మరియు పరిశుభ్రమైన త్రాగునీరు అందుతున్నదా లేదా అని సంక్షేమ అధికారిని అడిగి తెలుసుకోవడం జరిగినది ఈ కార్యక్రమంలో నాగులవంచ పిడిఎంఓ వేణుమాధవ్ వైద్య సిబ్బంది సుజాత నరసమ్మ ఆశాలు చిన్న కవిత పెద్ద కవిత నాగేంద్ర సరస్వతి ఉమా హాస్టల్ సిబ్బంది వెంకటేశ్వర్లు మహేందర్ వినయ్ సురేష్ టూటర్లు పాల్గొన్నారు

## అంగన్వాడీ సెంటర్లో సమస్యల పరిష్కారానికి సర్పంచ్ కి వినతి.



**సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.** చింతకాని మండల కేంద్రంలోని ఎస్ సి కాలనీలో ఉన్న అంగన్వాడీ కేంద్రంలో గత కొంత కాలంగా పాత భవనంలో అడుగడుగునా సమస్యలు దర్శనమిస్తున్న పరిస్థితి నెలకొనడం తో శుక్రవారం నాడు అంగన్వాడీ సూపర్ వైజర్ విజయ లక్ష్మి చింతకాని గ్రామ పంచాయతీ కార్యాలయం లో సర్పంచ్ కిలారు మనోహర్ బాబు ని మర్యాద పూర్వకంగా కలిసి వినతి పత్రం అందజేశారు. అనంతరం అంగన్వాడీ సెంటర్ లో ఉన్న సమస్యలను సర్పంచ్ దృష్టికి తీసుకువెళ్లారు. సర్పంచ్ స్పందించి సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్స్ జాజాల భద్ర ,అనూష తదితరులు పాల్గొన్నారు.

## ఎస్ జి టీ పోస్టుల రద్దు నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలి

**తపస్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చల్లా లక్ష్మణ్ డిమాండ్**



**ఫిబ్రవరి 06 (సీ కే న్యూస్) చేగుంట:** రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వం 2325 ఎస్ జి టి పోస్టులు రద్దు చేసి వాటి స్థానంలో కొత్త పోస్టులు క్రియేట్ చేయాలని ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపే అంశాన్ని వెనక్కి తీసుకోవాలని, ప్రాథమిక పాఠశాలలు బలపడాలంటే తరగతికి ఒక ఎస్జీటీ పోస్టులను ఉండాలే కానీ, రద్దు చేయడం ఏంటని వారు ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. గ్రామీణ ప్రాంతాలలో పాఠశాలలు బలోపేతం కావడానికి ఎస్ జి టి పోస్ట్ లు కొనసాగించాలి. రద్దు చేస్తే రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళన చేస్తామని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమం లో తపస్ మండల అధ్యక్షులు రావుల వెంకటేష్, సురేందర్, సంతోష్, యాదగిరి, తదితరులు పాల్గొన్నారు

## మన వార్డు అభివృద్ధి నా బాధ్యత.

**బిజెపి పార్టీ 24 వ వార్డు అభ్యర్థి రత్నపురం అక్షయ బలరాం.**




**సి కే న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు ఫిబ్రవరి 6.** యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలో బోనగిరి మున్సిపల్ 24 వ వార్డు బిజెపి పార్టీ తరపున కౌన్సిలర్ అభ్యర్థి రత్నపురం అక్షయ్ బలరాం వారు కార్యకర్తలతో ప్రచారం నిర్వహిస్తూ గడపగడపకు ఇంటింటికి తిరుగుతూ కమలం పువ్వు గుర్తు పై ఓటు వేసి గెలిపించాలని.
మన వార్డు అభివృద్ధి నా బాధ్యత అని మీడియా ద్వారా మాట్లాడినారు.
ఈ కార్యక్రమంలో సూర్వి శ్రీనివాస్ భాష తి రమేష్ కదారి మహేష్ తునికి కళ్యాణ్ బన్నీ ప్రచారంలో పాల్గొన్నారు.

# సికే న్యూస్ కథనంతో కదిలిన వైద్య యంత్రాంగం

**ఏన్కూరులో వైద్య సేవలపై జిల్లా అధికారుల సమీక్ష**

**సీకే న్యూస్ ప్రతినిధి ఇస్లావత్ నరసింహ ఏన్కూరు ఫిబ్రవరి 06 2026:** సికే న్యూస్‌లో ప్రచురితమైన కథనానికి స్పందించిన జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారులు ఏన్కూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని (గ్రాఎజ) సందర్శించి వైద్య సేవల పరిస్థితిని సమగ్రంగా పరిశీలించారు. జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ ధనాలకోట రామారావు, డిప్యూటీ డీఎంహెచ్ఓ డాక్టర్ ప్రదీప్ బాబు కలిసి శుక్రవారం ఏన్కూరు పీహెచ్‌సీని సందర్శించి అక్కడ అందుతున్న వైద్య సేవలు, ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ ఆరోగ్య కార్యక్రమాల పురోగతిని సమీక్షించారు.

ఈ సందర్భంగా ఆసుపత్రికి వచ్చే రోగులకు అందిస్తున్న చికిత్స విధానం, డాక్టర్లు మరియు సిబ్బంది హాజరు, మందుల అందుబాటు, రోగుల నమోదు విధానం వంటి అంశాలను అధికారులు సవివరంగా పరిశీలించారు. ఫార్మసీ విభాగాన్ని తనిఖీ చేసి అవసరమైన మందులు తగిన మోతాదులో నిల్వ ఉంచాలని సూచించారు. ల్యాబ్ రికార్డులను పరిశీలించిన అధికారులు రోగులకు అవసరమైన అన్ని రకాల పరీక్షలు సమయానికి నిర్వహించి నివేదికలను త్వరితగతిన అందించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. రోగులకు నాణ్యమైన వైద్య సేవలు అందించడం వైద్య సిబ్బంది ప్రధాన బాధ్యత అని స్పష్టం చేశారు.

అదేవిధంగా ఎంపీడీవో భాగ్యశ్రీ, ఎంపీఓ జీవీఎస్ నారాయణను కలిసి మండలంలో అమలు చేస్తున్న పారిశుధ్య కార్యక్రమాలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. గ్రామాల్లో పరిశుభ్రతపై ప్రత్యేక దృష్టి పెట్టాలని, దోమల నివారణ చర్యలు, డ్రైనేజ్ వ్యవస్థల నిర్వహణను క్రమం తప్పకుండా చేపట్టాలని సూచించారు.

ఈ సందర్భంగా ఏన్కూరు ఆరోగ్య ఉపకేంద్రాన్ని కూడా అధికారులు సందర్శించారు. మెయిన్ రోడ్డు పక్కన ఉన్న డ్రైనేజ్ వ్యవస్థ బ్లాక్ కావడంతో ప్రజలకు ఇబ్బందులు కలుగుతున్న విషయం అధికారుల దృష్టికి రావడంతో వెంటనే శుభ్రపరిచే చర్యలు చేపట్టి డ్రైనేజ్ వ్యవస్థను మెరుగుపరచాలని ఎంపీడీవోకు సూచించారు. పరిశుభ్రమైన వాతావరణం ప్రజల ఆరోగ్యానికి ఎంతో అవసరమని పేర్కొన్నారు.




ఈ కార్యక్రమంలో ఏన్కూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారి డాక్టర్ భూక్య రాములు, పీడీఎంఓ డాక్టర్ సాయి లాస్య, ల్యాబ్ టెక్నీషియన్ రమణ, హెల్త్ ఎడ్యుకేటర్ వేణుగోపాల్, పీహెచ్ఎన్ పుణ్యవతి మరియు ఇతర వైద్య సిబ్బంది పాల్గొన్నారు. అధికారులు చేసిన సూచనలను త్వరితగతిన అమలు చేసి ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు కృషి చేస్తామని వైద్య సిబ్బంది తెలిపారు.

## చర్ల కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌ను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, (సాయి కౌశిక్),ఫిబ్రవరి 06,** చర్ల కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌ను జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆరోగ్య కేంద్రంలో రోగులకు అందిస్తున్న వైద్య సేవలను క్షేత్రస్థాయిలో పరిశీలించి, మలేరియా, డెంగ్యూ వంటి సీజనల్ వ్యాధుల కేసులపై వివరాలను అడిగి తెలుసుకున్నారు.

తనిఖీల్లో భాగంగా ఓపీ విభాగం, రిజిస్ట్రేషన్ కౌంటర్, ల్యాబ్, ఇన్‌పేషెంట్ వార్డు, వ్యాక్సినేషన్ రూమ్, మందుల గది, డయాలసిస్ కేంద్రం తదితర అన్ని విభాగాలను జిల్లా కలెక్టర్ సమగ్రంగా పరిశీలించారు. డయాలసిస్ కేంద్రంలో ప్రస్తుతం 23 మంది రోగులు చికిత్స పొందుతున్నట్లు సిబ్బంది జిల్లా కలెక్టర్‌కు వివరించారు. రోగులకు అవసరమైన వైద్య సదుపాయాలు, సేవలు ఎలాంటి అంతరాయం లేకుండా నిరంతరంగా అందేలా చర్యలు తీసుకోవాలని ఆయన సూచించారు.

అటెండెన్స్ రిజిస్టర్లు, ఓపీ రిజిస్టర్లు, స్టాక్ రిజిస్టర్లను జిల్లా కలెక్టర్ తనిఖీ చేసి, నిర్వహణ తీరుపై సమీక్ష నిర్వహించారు. విధుల్లో ఉన్న మెడికల్ ఆఫీసర్‌తో పాటు ఇతర సిబ్బంది హాజరును కూడా పరిశీలించారు.

ఆరోగ్య కేంద్రానికి వచ్చిన రోగులతో జిల్లా కలెక్టర్ నేరుగా మాట్లాడి, వారికి అవసరమైన మందులు సక్రమంగా అందుతున్నాయా లేదా అనే విషయాన్ని తెలుసుకున్నారు. జ్వరం, జలుబు, దగ్గు వంటి సీజనల్ వ్యాధులు రాకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని రోగులకు సూచించారు. అలాగే పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, నీరు నిల్వ ఉండకుండా జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు.

ఆరోగ్య కేంద్రంలో మందుల సరఫరాలో ఎలాంటి అంతరాయం లేకుండా చర్యలు తీసుకోవాలని, అవసరమైన మందుల కోసం ఒక నెల ముందుగానే మెడిసిన్ ఇండెంట్ సమర్పించాలని మెడికల్ ఆఫీసర్‌ను జిల్లా కలెక్టర్ ఆదేశించారు. అన్ని రకాల అవసరమైన మందులు, వ్యాక్సిన్లు ఎప్పటికప్పుడు అందుబాటులో ఉంచాలని సిబ్బందికి సూచించారు.

అదేవిధంగా ఆసుపత్రి పరిసర ప్రాంతాలు పరిశుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని, వైద్యులు రోగులకు అందుబాటులో ఉంటూ మెరుగైన, నాణ్యమైన వైద్య సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ తెలిపారు. ప్రభుత్వ ఆసుపత్రుల ద్వారా ప్రజలకు అందుతున్న వైద్య సేవలపై నిరంతరం పర్యవేక్షణ కొనసాగిస్తామని ఆయన అన్నారు.

ఆసుపత్రికి అవసరమైన పరికరాలు, కల్పించవలసిన వసతులపై సమగ్ర నివేదిక అందించాలని, వాటిని పరిశీలించి అవసరమైన చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ తెలిపారు. ఈ పరిశీలన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ వెంట ఆసుపత్రి సూపరింటెండెంట్ సాయి వర్ధన్, వైద్యులు కాంత్, రవికుమార్, నర్సులు, ఫార్మసిస్ట్‌తో పాటు విధుల్లో ఉన్న ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## భద్రాచలం జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాలకు 75 వేల రూ" వితరణ.




**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, (సాయి కౌశిక్),ఫిబ్రవరి 06,** జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాల, భద్రాచలం నకు వై.వి. గోపాలకృష్ణమూర్తి ఏ.సీ.ఈ గ్రూప్ ఆఫ్ ఇన్స్టిట్యూషన్స్, ఏ సి ఈ ఇంజనీరింగ్ కాలేజ్ చైర్పర్సన్ హైదరాబాద్ వారు డైనింగ్ హాల్ రిపేర్ నిమిత్తము 60 వేల రూపాయలను ప్రధానోపాధ్యాయులు తోటమల రమకి వితరణ చేసినారు. పాఠశాల పూర్వ విద్యార్థులు 15 వేల రూపాయలు వితరణ చేసినారు. వీటితో డైనింగ్ హాల్ గేటు ఏర్పాటు చేసినారు. మరియు రంగులు వేయించడం జరిగినది. విద్యార్థులకు మధ్యాహ్న భోజనం చేయడానికి డైనింగ్ హాల్ ని అందుబాటు లోకి తీసుకొని వచ్చారు. ఈ సందర్భంగా గోపాలకృష్ణ మూర్తి మాట్లాడుతూ మునుముందు కూడా పాఠశాల యొక్క అవసరాలను తీర్చుతానని తెలియజేశారు. అందరు విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత స్థితికి రావాలని విద్య ద్వారా అన్ని సమస్యల కి పరిష్కారము దొరుకుతుందని తెలియజేసినారు పాఠశాల ప్రధానోపాధ్యాయులు తోటమల రమ మాట్లాడుతూ గోపాలకృష్ణ మూర్తి యొక్క దాతృత్వము విద్యపై ఉన్న ప్రేమకు సమాజంపై ఉన్న బాధ్యతకు నిదర్శనమని కృతజ్ఞతలు తెలియజేసినారు. ఈ కార్యక్రమం లో ఎంపీ.యు.పిఎస్, జగదీష్ కాలనీ ప్రధానోపాధ్యాయులు రాజా శ్రీనివాస్ పాఠశాల పూర్వ విద్యార్థి మాధవి ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు..

## ధర్మసాగర్ లో ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో, సర్పంచి, ఉప సర్పంచ్, వార్డ్ మెంబర్లకు సన్మాన కార్యక్రమ మహోత్సవ శుభాకాంక్షలు .

**సీకే న్యూస్ ఫిబ్రవరి 6 శుక్రవారం హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండలం ప్రతినిధి కమలాకర్:** స్థానిక ధర్మసాగర్ లో సన్మాన మహోత్సవ కార్యక్రమానికి సభాధ్యక్షులు బొడ్డు శాంతి సాగర్ మాదిగ ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బొడ్డు దయాకర్ మాదిగ ఎమ్మార్పీఎస్ మాజీపొలిటి బ్యూరో సభ్యులు
పాల్గొని మాట్లాడుతూ
ఇటివలె నూతన సర్పంచిగా మాచెర్ల జ్యోతి ఏలీయా, ఉప సర్పంచ్ గా వార్డు మెంబర్లుగా గెలుపొందిన నూతన ప్రజాప్రతినిధులను ఎమ్మార్పీఎస్ మండల కమిటీ ఆధ్వర్యంలో సన్మానించడం జరిగినది, ఈ సందర్భంగా దయాకర్ మాదిగ మాట్లాడుతూ సర్పంచి ఉప సర్పంచ్, వార్డు మెంబర్లు గ్రామ అభివృద్ధికి తోడ్పడాలని కోరారు రాజకీయాలు పార్టీలు జెండాలు పక్కకు పెట్టి ధర్మసాగర్ గ్రామ అభివృద్ధి కోసం పాటుపడాలని కోరారు. అభివృద్ధి కోసం అందరి సహకారం తీసుకొని ముందుకు సాగాలని. ఉమ్మడి వరంగల్ జిల్లా, తెలంగాణ రాష్ట్రంలో అభివృద్ధి మొదటి స్థానం నిలవాలని కోరారు.
ప్రతినెల గ్రామసభ నిర్వహించి గ్రామసభ ద్వారా ధర్మసాగర్ సమస్యలను గుర్తించి అభివృద్ధి చేయాలని కోరడం జరిగింది. గ్రామ అభివృద్ధికి ఎమ్మార్పీఎస్ ఎప్పుడు తోడ్పాటు అందిస్తూ అభివృద్ధికి మా వంతు బాధ్యతగా ఆర్థిక వనరులను గ్రామ అభివృద్ధికి తీసుకురావడానికి ప్రజాప్రతినిదులను కలవడానికి మా వంతు కృషి చేస్తామని తెలిపారు .ఈ కార్యక్రమంలో బొర్రా బిక్షపతి మాదిగ ఎమ్మార్పీఎస్ జాతీయ అధికార ప్రతినిధి, కుమ్మరి రాజన్న మాదిగ ఎం ఈ ఎఫ్ జాతీయ నాయకులు, గంగారపు శ్రీనివాస్ మాదిగ ఎం ఎస్ పి జిల్లా అధికార ప్రతినిధి,సోంపల్లి ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు మాదిగ కొట్టే శంకర్ మాదిగ మండల నాయకులు, తాటికాయల అశోక్ ఎమ్మార్పీఎస్ మండల నాయకులు, తాటికాయల శంకర్ ఎమ్మార్పీఎస్ మండల నాయకులు, చిలుక రాజు ఎమ్మార్పీఎస్ మండల ప్రధాన కార్యదర్శి,నిమ్మ సుదర్శన్ రెడ్డి బీజేపీ సినియర్ నాయకులు, బొడ్డు ప్రదీప్ కుమార్ వరంగల్ మార్కెట్ డైరెక్టర్, కూనూర్ రాజు మాజీ సర్పంచ్, రొండి రాజు మాజీ ఎంపీటీసీ, కొలిపాక రమేష్ కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు, బొడ్డు చిన్న ప్రభుదాస్ కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు,
పుట్ట ప్రదీప్ కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు,బొడ్డు సురేష్ కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు, బొడ్డు రమణాకర్ టిఆర్ఎస్ పార్టీ మండల నాయకులు, బొడ్డు ప్రభుదేవ్ టిఆర్ఎస్ మండల నాయకులు, బొడ్డు వంశీ టిఆర్ఎస్ యూత్ నాయకులు,
వార్డ్ మెంబెర్స్, 1వ వార్డ్ సభ్యులు మ్యాక సాంబరాజు,
2వ వార్డ్ సభ్యులు మల్కిరెడ్డి మమత,
3వార్డ్ సభ్యులు ఎండి
5వ వార్డ్ సభ్యులు నక్క పౌల్,
6వ వార్డ్ సభ్యులు చిలుక ప్రతిభ,
7వ వార్డ్ సభ్యులు జనగాని సుమన్,
8వ వార్డ్ సభ్యులు జాలిగాపు లావణ్య,
9వ వార్డ్ సభ్యులు బెల్లం ప్రేమ్ కుమార్,
13వ వార్డ్ సభ్యులు గంగారపు శ్యామ్,
14 వ సభ్యులు బొడ్డు రఘు ప్రసాద్, మరియు
నక్క సిద్దు యూత్ నాయకులు, బొడ్డు క్రాంతి రనదేవ్ యూత్ నాయకులు, బన్నీ, రజినీకాంత్, అక్షయ్, జాలిగాపు శ్యామ్, యోహాను, కొమురయ్య తదితరులు పాల్గొన్నారు,

# మున్సిపల్ ఎన్నికల విధుల్లో ఉన్న సిబ్బందికి పోస్టల్ బ్యాలెట్ సదుపాయం..

## 07, 08 తేదీల్లో ఫెసిలిటేషన్ సెంటర్లలో ఓటు హక్కు వినియోగం : జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్.

**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),ఫిబ్రవరి 06,** భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో అశ్వారావుపేట, ఇల్లందు మరియు కొత్తగూడెం మున్సిపాలిటీల పరిధిలో నిర్వహించనున్న మున్సిపల్ ఎన్నికల సందర్భంగా, ఎన్నికల విధుల్లో నియమితులైన అధికారులు, ఉద్యోగులు, పోలింగ్ సిబ్బంది మరియు సహాయక సిబ్బందికి పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కు వినియోగించుకునే సదుపాయం కల్పిస్తున్నట్లు జిల్లా ఎన్నికల అధికారి మరియు జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ తెలిపారు.

ఎన్నికల విధుల్లో ఉండటం వలన పోలింగ్ రోజున తమ స్వంత పోలింగ్ స్టేషన్‌లో ఓటు వేయలేని సిబ్బంది ప్రజాస్వామ్య హక్కును కోల్పోకుండా ఉండేందుకు, కండక్ట్ ఆఫ్ ఎలక్షన్స్ రూల్స్ , 1961 లోని రూల్ 27ఏ, రూల్ 28 మరియు రిప్రజెంటేషన్ ఆఫ్ పీపుల్ యాక్ట్ 1951 లోని సెక్షన్ 60 ప్రకారం ఈ పోస్టల్ బ్యాలెట్ సదుపాయం కల్పిస్తున్నట్లు ఆయన వివరించారు.

ఈ మేరకు అశ్వారావుపేట, ఇల్లందు మరియు కొత్తగూడెం మున్సిపాలిటీలలో పోస్టల్ బ్యాలెట్ ఫెసిలిటేషన్ సెంటర్లు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఓటు హక్కు కలిగిన ఎన్నికల సిబ్బంది కొత్తగూడెం మరియు పాల్వంచ మున్సిపాలిటీ కార్యాలయాల లో, ఇల్లందు మున్సిపాలిటీ పరిధిలోని ఓటర్లు ఇల్లందు మున్సిపాలిటీ కార్యాలయంలో, అశ్వారావుపేట మున్సిపాలిటీ పరిధిలో ఓటు హక్కు కలిగిన వారు అశ్వారావుపేట మున్సిపాలిటీ కార్యాలయంలో ఈ నెల 07 మరియు 08 తేదీల్లో ఉదయం 10.00 గంటల నుండి సాయంత్రం 5.00 గంటల వరకు పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కును వినియోగించుకోవచ్చని జిల్లా కలెక్టర్ స్పష్టం చేశారు.

మున్సిపల్ ఎన్నికల విధుల్లో నియమితులైన అన్ని శ్రేణుల అధికారులు, ఉద్యోగులు, పోలింగ్ సిబ్బంది, ఎన్నికల నిఘా బృందాలు, డ్రైవర్లు, భద్రతా సిబ్బంది తదితరులు ఈ సదుపాయాన్ని వినియోగించుకోవచ్చని తెలిపారు. ఇందుకోసం ఎన్నికల విధుల ఉత్తర్వు ప్రతిలిపి, ఉద్యోగ గుర్తింపు కార్డు, ఓటర్ గుర్తింపు కార్డు ( ఈ పి ఐ సి)మరియు ఒక పాస్‌పోర్ట్ సైజు ఫోటో తప్పనిసరిగా వెంట తీసుకురావాలని సూచించారు. ఫెసిలిటేషన్ సెంటర్లలో అవసరమైన పత్రాల ధృవీకరణ అనంతరం పోస్టల్ బ్యాలెట్ పేపర్ జారీ చేయబడుతుందని, నిర్ణీత విధానంలో గోప్యంగా ఓటు వినియోగించి, సీల్ చేసిన ఎన్వలప్‌ను రిటర్నింగ్ అధికారి సమక్షంలో ఏర్పాటు చేసిన సీల్ చేయబడిన పోస్టల్ డ్రాప్ బాక్స్‌లో వేయవలసి ఉంటుందని తెలిపారు. ఈ మొత్తం ప్రక్రియ పూర్తిగా గోప్యతతో, ఎన్నికల నిబంధనల ప్రకారం నిర్వహించబడుతుందని జిల్లా కలెక్టర్ తెలిపారు.

ఎన్నికల విధుల్లో ఉన్న ప్రతి అధికారి మరియు సిబ్బంది తమ ప్రజాస్వామ్య హక్కును తప్పనిసరిగా వినియోగించుకోవాలని, ఇందుకు పోస్టల్ బ్యాలెట్ సదుపాయం ప్రత్యేకంగా ఏర్పాటు చేయబడినదని జిల్లా ఎన్నికల అధికారి విజ్ఞప్తి చేశారు. నిర్ణీత తేదీల్లో అందరూ వ్యక్తిగతంగా హాజరై తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని కోరారు.




# హత్య చేసి రోడ్డు ప్రమాదంగా చిత్రికరించరని కుటుంబసభ్యుల ఆరోపణ...


- న్యాయం చేయాలంటూ భద్రాచలం ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి ఎదుట కుటుంబ సభ్యుల ధర్నా.




**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ భద్రాచలం ప్రతినిధి,( సాయి కౌశిక్),ఫిబ్రవరి 06,** అశ్వాపురం మండలం మల్లెలమడుగు గ్రామ శివారు లో గురువారం రాత్రి రోడ్డు ప్రమాదం లో మణుగూరు కి చెందిన తోకల శంకర్ అనే యువకుడు మృతి చెందాడు. కానీ తోకల శంకర్ తల్లి కుటుంబ సభ్యులు తమ కొడుకు శంకర్ రోడ్డు ప్రమాదం వల్ల మరణించలేదని తనని కీరతకంగా హత్య చేసి రోడ్డు ప్రమాదంగా చిత్రికరించరని ఆరోపించారు. గతంలో తమ కొడుకు మీద హత్యాయత్నం జరిగింది అని రెండు నెలలు గడవకముందే తమ కొడుకుని హత్య చేసి రోడ్డు ప్రమాదం గా చిత్రికరించరన్నారు. సరైన విచారణ జరిపి శంకర్ మృతికి కారకులని శిక్షించాలని కుటుంబం సభ్యులు భద్రాచలం ఏరియా ఆసుపత్రి ముందు ధర్నా చేశారు.

# భువనగిరి మున్సిపల్ 8వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థిగా ఇట్టబోయిన సబితా గోపాల్.

- కాలనీ మనది 8వ వార్డు అభివృద్ధి నా ధ్యేయం.



**సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు ఫిబ్రవరి6.** యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి మున్సిపల్ 8వ వార్డు టిఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా ఇట్టబోయిన సబితా గోపాల్ ప్రచారంలో భాగంగా మీడియాతో మాట్లాడుతూ.

మీ అమూల్యమైన ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని.

మన వార్డు అభివృద్ధి నా బాధ్యత అని.

కారు గుర్తుకే ఓటు వేసి గెలిపించాలని ఎనిమిదో వార్డు ఓటర్లను కలుసుకుంటూ గడపగడపకు తిరుగుతూ ఓటువేసి ఆశీర్వదించాలని కోరినారు.

ఈ కార్యక్రమంలో మండల నాయకులు పాండు యాదగిరి మల్లేశం బందీల ఎల్లయ్య రవి సెవెన్ ప్రచారంలో పాల్గొన్నారు.

# మోత్కూరు మున్సిపాలిటీలో కాంగ్రెస్ జెండా ఎగరడం ఖాయం దాసరి ప్రవీణ్



**సి కె న్యూస్ రిపోర్టర్ వల్లందాస్ నవీన్:** కాంగ్రెస్ ప్రభుత్వ సంక్షేమ పథకాలే కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థులను గెలిపిస్తాయని యూత్ కాంగ్రెస్ నాయకులు దాసరి ప్రవీణ్ అన్నారు మోత్కూర్ విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఈనెల 11న జరిగే మున్సిపల్ ఎన్నికల్లో చేయి గుర్తుకు ఓటు వేసి 12 వార్డుల్లో అభ్యర్థులు గెలిపించాలని అన్నారు కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలే 12కి 12 వార్డులు గెలుస్తాయని ధీమా వ్యక్తం చేశారు టిఆర్ఎస్ గత పది సంవత్సరాలలో అభివృద్ధి పనులు చేపట్టలేదని విమర్శించారు మోత్కూరు మున్సిపల్ లో కాంగ్రెస్ జెండా ఎగరవేస్తేనే మోత్కూర్ అభివృద్ధి బాటలో నడుస్తుందని రేవంత్ రెడ్డి ప్రభుత్వం ప్రజా పాలన పథకాలు తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామిల్ సహకారంతో ప్రతి గడపగడప అందుతాయి అని అన్నారుద

# తిర్లాపురం గ్రామంలో ఉచిత కంటి వైద్య శిబిరం విజయవంతం.....



**సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.** చింతకాని మండలం తిర్లాపురం గ్రామంలో గ్రామ సర్పంచ్ చాపలమడుగు వీరబాబు ఆధ్వర్యంలో ఖమ్మం అక్షయ కంటి ఆసుపత్రి యాజమాన్యం సహకారంతో ఏర్పాటు చేసిన ఉచిత కంటి వైద్య శిబిరం విజయవంతంగా నిర్వహించారు. ఈ శిబిరంలో సుమారు 250 మంది గ్రామస్థులు ఉచితంగా కంటి పరీక్షలు చేయించుకున్నారు.

రోగులకు కంటి చూపు లోపాలను గుర్తించి వైద్యులు స్పష్టమైన సూచనలు అందించారు. అవసరమైన వారికి వెంటనే మందులు, కళ్లజోడులు పంపిణీ చేయడంతో పాటు శస్త్రచికిత్స అవసరమైన కేసులను ఎంపిక చేసి తదుపరి చికిత్స కోసం ఆసుపత్రికి తరలించేందుకు చర్యలు తీసుకున్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ వీరబాబు మాట్లాడుతూ, నివారించదగిన అంధత్వాన్ని తగ్గించడం, గ్రామీణ ప్రజలకు మెరుగైన దృష్టి ఆరోగ్యం కల్పించడం లక్ష్యంగా ఈ శిబిరాన్ని నిర్వహించినట్లు తెలిపారు. ఇది భారతదేశ జాతీయ అంధత్వ నియంత్రణ కార్యక్రమానికి అనుగుణంగా చేపట్టిన సేవా కార్యక్రమమని పేర్కొన్నారు. అక్షయ కంటి ఆసుపత్రి డి.ఓ. ఏ.వైన్ రాజు మాట్లాడుతూ, కంటిశుక్లం, గ్లాకోమా, రెటీనా సమస్యలు, కార్నియల్ ఇన్ఫెక్షన్లు తదితర కంటి వ్యాధులకు పరీక్షలు నిర్వహించి, తక్కువ ఖర్చుతో నాణ్యమైన వైద్యం అందించనున్నట్లు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం మేనేజర్ కే. అభినయ్, పంచాయతీ కార్యదర్శి ఉమారాణి, అంగన్వాడి టీచర్ నాగ సీతారత్నం, ఫీల్డ్ అసిస్టెంట్ మడిపల్లి రామకృష్ణతో పాటు గ్రామ పెద్దలు, యువకులు, స్థానికులు పాల్గొన్నారు.

# కొత్తగూడెం గడ్డపై ఎగిరేది ఎర్ర జెండానే...

- కార్పొరేషన్ అభివృద్ధికి సిపిఐనే దిక్సూచి...
- అహంకారులకు కార్పొరేషన్ ఎన్నికలు గుణపాఠం కావాలి...
- సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు...
- కూనంనేని రోడ్ షోలు, ప్రచార సభలకు అపూర్వ స్పందన....



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),ఫిబ్రవరి 06,** కొత్తగూడెం : కొత్తగూడెం కార్పొరేషన్ ఎన్నికల వేళ రాజకీయ వాతావరణం వేడెక్కింది. సీపీఐ రాష్ట్ర కార్యదర్శి, స్థానిక ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచార కార్యక్రమాలు హోరెత్తుతున్నాయి. శుక్రవారం కార్పొరేషన్ పరిధిలోని 20, 57, 49, 10, 58. 59. 60 డివిజన్లలో నిర్వహించిన భారీ రోడ్ షోలు, బహిరంగ సభల్లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా కూనంనేని మాట్లాడుతూ.. కొత్తగూడెం అభివృద్ధిలో కమ్యూనిస్టు పార్టీ పాత్ర చిరస్మరణీయమని, బడుగు బలహీన వర్గాల గొంతుకగా సీపీఐ ఎల్లప్పుడూ నిలబడుతుందని స్పష్టం చేశారు. బస్తీల్లో నెలకొన్న మౌలిక వసతుల సమస్యల నుంచి సంక్షేమ ఫలాల పంపిణీవరకు వరకు ప్రతి అంశంపై తాము పోరాడుతామని హామీ ఇచ్చారు. కార్పొరేషన్ పాలనలో పారదర్శకత ఉండాలంటే ఎర్రజెండా అభ్యర్థుల విజయం అనివార్యమని పేర్కొన్నారు. గడిచిన రెండేళ్లలో ఎమ్మెల్యేగా నియోజకవర్గ అభివృద్ధికి శక్తివంచన లేకుండా కృషిచేశానని, ఆదర్శవంతమైన నియోజకవర్గంగా నిలబెట్టేందుకు ప్రభుత్వంతో పోరాడి నిధులు మంజూరు చేయిస్తున్నారు. ప్రత్యర్థి పార్టీల ప్రలోభాలకు లొంగకుండా, నిబద్ధత గల సిపిఐ అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించడం ద్వారా అహంకారులకు తగినరీతిలో బుద్ధిచెప్పాలని పిలుపునిచ్చారు. అభివృద్ధి అంటే కేవలం కాంట్రాక్టులు కాదని, సామాన్యుడి ముంగిటకు సంక్షేమ ఫలాలు చేరడం, కార్పొరేషన్ సమగ్రంగా అభివృద్ధి సాధించడమే నిజమైన విజయమని ఆయన ఉద్ఘాటించారు. కార్యక్రమాల్లో జిల్లా నాయకులు దుర్గరాసి వెంకటేశ్వర్లు, భూక్యా దస్రు, వాసిరెడ్డి మురళి, కంచర్ల జమలయ్య, కందుల భాస్కర్, ఎస్ కె ఫహీమ్, అభ్యర్థులు మూడ్ గణేష్, సహేరా మహమ్మద్, బోయిన విజయ్ కుమార్, మహమ్మద్ అబ్దుల్ సల్మా, కొచ్చెర్ల రాకేష్ కాంత్, ఇమ్రాన్ మహమ్మద్, బేత అనంతలక్ష్మి, నాయకులు యూసుఫ్, తుమ్మ నర్సయ్య, పల్నాటి ప్రశాంత్, అస్మత్, జడల ప్రకాష్, అజీజ్, జక్కుల రాములు, కుమారి హన్మంతరావు తదితరులు పాల్గొన్నారు.

# పోలింగ్ అధికారులు పూర్తి అవగాహనతో విధులు నిర్వర్తించాలి.

- స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన...



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),ఫిబ్రవరి 06,** జిల్లాలో నిర్వహించనున్న మున్సిపల్ ఎన్నికలను ఎటువంటి లోటుపాట్లకు తావు లేకుండా పూర్తిస్థాయి లో పకడ్బందీగా నిర్వహించాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన తెలిపారు. శుక్రవారం పాల్వంచలోని అనుబోస్ కళాశాలలో మున్సిపల్ ఎన్నికల నిర్వహణకు నియమితులైన పిఓ లు, ఏపీవోలు కు నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికల ప్రక్రియలో చిన్నపాటి తప్పిదం కూడా పెద్ద సమస్యలకు దారితీయవచ్చని అన్నారు. అందువల్ల ప్రతి పోలింగ్ అధికారి పూర్తి అవగాహనతో, బాధ్యతాయుతంగా విధులు నిర్వర్తించాలని సూచించారు. పోలింగ్ ప్రారంభం నుంచి ముగింపు వరకు, అలాగే ఓట్ల లెక్కింపు వరకు ప్రతి దశను రాష్ట్ర ఎన్నికల సంఘం జారీ చేసిన నిబంధనలు, మార్గదర్శకాల ప్రకారం కచ్చితంగా అమలు చేయాలని తెలిపారు. ఓటింగ్ సామగ్రి నిర్వహణ, పోలింగ్ కేంద్రాల్లో శాంతిభద్రతలు, ఓటర్లకు కల్పించాల్సిన సౌకర్యాలు వంటి అంశాలపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. ఎన్నికల విధుల్లో పారదర్శకత, నిష్పక్షపాతత్వం అత్యంత కీలకమని , ఎన్నికల కోడ్‌ను కఠినంగా పాటించాలని, ఎటువంటి అక్రమాలు లేదా అవకతవకలు చోటుచేసుకోకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు. శిక్షణ కార్యక్రమంలో వివరించిన అంశాలను పూర్తిగా అవగాహన చేసుకుని క్షేత్రస్థాయిలో సమర్థవంతంగా అమలు చేయాలని ఆమె తెలిపారు. శిక్షణ సందర్భంగా పోలింగ్ అధికారులు (పీ.ఓలు), అసిస్టెంట్ పోలింగ్ అధికారులు (ఏ.పి.ఓలు) వ్యక్తం చేసిన సందేహాలను జిల్లా ఎన్నికల మాస్టర్ ట్రైనర్ పూసపాటి సాయి కృష్ణ సవివరంగా నివృత్తి చేసి, ఎన్నికల నిర్వహణపై స్పష్టత కల్పించారు.

ఈ కార్యక్రమంలో ఎన్నికల శిక్షణ నోడల్ అధికారి శ్రీరామ్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# మేడ ధర్మారావుకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే



వైరా క్యాంపు కార్యాలయంలో మేడ ధర్మారావు జన్మదిన వేడుకలు

**సీకే న్యూస్ ప్రతినిధి ఇస్లావత్ నరసింహ ఏన్కూరు ఫిబ్రవరి 06 2026:** మాజీ ఎంపీటీసీ సభ్యుడు మేడ ధర్మారావు పుట్టినరోజు సందర్భంగా వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. వైరా క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో ఎమ్మెల్యే సమక్షంలో మేడ ధర్మారావుతో కలిసి కేక్ కట్ చేసి ఆత్మీయంగా అభినందనలు తెలిపారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ మాట్లాడుతూ, మేడ ధర్మారావు ప్రజాసేవలో ఎప్పుడూ ముందుండి పనిచేస్తూ ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నారని కొనియాడారు. మండల అభివృద్ధి, పార్టీ బలోపేతానికి ఆయన చేసిన సేవలు ప్రశంసనీయమని పేర్కొన్నారు. భవిష్యత్తులో కూడా అదే సేవాభావంతో ప్రజలకు అందుబాటులో ఉంటూ అభివృద్ధి కార్యక్రమాల్లో కీలక పాత్ర పోషించాలని ఆకాంక్షించారు.

మేడ ధర్మారావు మాట్లాడుతూ తనకు శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే రాందాస్ నాయక్‌కు, నాయకులు, కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలిపారు. ప్రజల ఆశీస్సులు, నాయకుల మార్గదర్శకత్వంతో మరింతగా ప్రజాసేవలో నిమగ్నమవుతానని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఏన్కూర్ మండలానికి చెందిన పలువురు నాయకులు, ప్రజాప్రతినిధులు, పార్టీ కార్యకర్తలు మరియు అభిమానులు పాల్గొని మేడ ధర్మారావుకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమం ఆత్మీయ వాతావరణంలో కొనసాగింది.

## శ్రీ భవాని రామలింగేశ్వర స్వామి, 17వ వార్షికోత్సవం



**ఫిబ్రవరి 06 (సీ కే న్యూస్) చేగుంట:** చేగుంట మండలం, గల స్థానిక చేగుంట పట్టణంలో వెలసిన శ్రీ హనుమాన్ మరియు భవాని రామలింగేశ్వర దేవాలయ 17వ వార్షికోత్సవ వేడుకలు శుక్రవారం అత్యంత భక్తిశ్రద్ధలతో, వైభవంగా ప్రారంభమయ్యాయి. ఆలయ ప్రతిష్ఠాపన జరిగి 17 ఏళ్లు పూర్తయిన సందర్భంగా ఆలయ కమిటీ ఆధ్వర్యంలో విశేష పూజా కార్యక్రమాలను ఏర్పాటు చేశారు. వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని ఉదయం నుండే ఆలయంలో వేద మంత్రోచ్చారణలు మారుమోగగా, అర్చక స్వాములు గణపతి పూజ, అభిషేకం, హోమం అత్యంత శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో ప్రధాన ఘట్టమైన శివ పార్వతుల కళ్యాణ మహోత్సవం శ్రీ అయిత పరంజ్యోతి దంపతుల ఆధ్వర్యంలో భక్తుల జయజయధ్వానాల మధ్య కనులపండువగా జరిగింది. లోక కళ్యాణార్థం నిర్వహించిన ఈ కళ్యాణ వేడుకను వీక్షించేందుకు భక్తులు భారీ సంఖ్యలో తరలిరావడంతో దేవాలయ ప్రాంగణం ఆధ్యాత్మిక వాతావరణాన్ని సంతరించుకుంది. పూజా కార్యక్రమాల అనంతరం భక్తులందరికీ ఆలయ కమిటీ వారు తీర్థ ప్రసాదాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రముఖులు, భక్తులు ఆలయ కమిటీ సభ్యులు,ప్రజలు పాల్గొని స్వామివారి కృపకు పాత్రులయ్యారు.

## ఇంటింటికి నీళ్లు... కాలనీలకు సీసీ రోడ్లు...
# ప్రజల గుండెల్లో చెట్ల నరసింహ

- 2వ వార్డు అభ్యర్థి చెట్ల నరసింహను భారీ మెజార్టీతో గెలిపించుకుంటాం



**సి కే న్యూస్ షాద్ నగర్:ఫిబ్రవరి 6:** గతంలో కాలనీలోని అనేక సమస్యలను పరిష్కరించి ప్రజల మనసుల్లో ప్రత్యేక స్థానం సంపాదించుకున్న ప్రజా నాయకుడు చెట్ల నరసింహను మరోసారి ఆశీర్వదించి గెలిపించుకుంటామని వార్డు ప్రజలు స్పష్టంగా చెబుతున్నారు.

షాద్‌నగర్ మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా చెట్ల నరసింహ ప్రతి ఇంటిని తడుతూ ప్రజలను కలుస్తూ తన అభివృద్ధి ప్రణాళికలను వివరిస్తున్నారు. కాలనీల్లో తాగునీటి సమస్యలు, డ్రైనేజీ పనులు, సీసీ రోడ్లు, స్ట్రీట్ లైట్లు, శుభ్రత కార్యక్రమాలు వంటి అనేక సమస్యలను గతంలో పరిష్కరించామని, మరింత అభివృద్ధి కోసం మరోసారి అవకాశం ఇవ్వాలని ఓటర్లను అభ్యర్థిస్తున్నారు.

ప్రజల సమస్యలు విన్న వెంటనే స్పందించే నాయకుడిగా, అందుబాటులో ఉండే ప్రజా ప్రతినిధిగా పేరు తెచ్చుకున్న నరసింహకు ప్రతి వీధిలోనూ మంచి ఆదరణ లభిస్తోంది. యువత, మహిళలు, వృద్ధులు అందరూ ఆయనకు మద్దతు తెలుపుతూ భారీ మెజార్టీతో గెలిపిస్తామని హామీ ఇస్తున్నారు.

ఈ సందర్భంగా చెట్ల నరసింహ మాట్లాడుతూ....ప్రజల విశ్వాసమే నా బలం. గెలిపిస్తే వార్డును ఆదర్శ వార్డుగా తీర్చిదిద్దుతాను. ప్రతి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపిస్తానని తెలిపారు.మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ హయాంలో అమలైన రైతు బంధు, కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్, మిషన్ భగీరథ, సీఎం సహాయక నిధి వంటి అనేక సంక్షేమ పథకాలను అర్హులైన లబ్ధిదారులకు అందేలా కృషి చేశారని ప్రజలు తెలిపారు.ఇంటింటికి తిరుగుతూ తన అభివృద్ధి కార్యక్రమాలను వివరించి మరోసారి ఆశీర్వదించాలని ఓటర్లను కోరుతున్నారు. ఆయనకు మహిళలు, యువత, వృద్ధుల నుంచి విశేష స్పందన లభిస్తోంది.మా వార్డులో అభివృద్ధి కొనసాగాలంటే చెట్ల నరసింహ గెలవాలని ప్రజలు స్పష్టంగా చెబుతున్నారు. ఈసారి భారీ మెజార్టీతో గెలిపించి ఆదర్శ వార్డుగా తీర్చిదిద్దాలనే సంకల్పంతో ముందుకు సాగుతున్నారు.

## అంగరంగ వైభవంగా శ్రీ అలవేలుమంగ సమేత వేంకటేశ్వరస్వామి కళ్యాణ మహోత్సవం

- కేశంపేట శ్రీ దవళగిరి వేంకటేశ్వర స్వామి ఆశీస్సులు మనందరిపై ఉండాలి
- తాండ్ర విశాల శ్రవణ్ రెడ్డి కేశంపేట మండలం మాజీ జడ్పీటిసి



**సి కే న్యూస్ షాద్ నగర్ ఫిబ్రవరి 6:** కేశంపేట మండల కేంద్రంలోని శ్రీ దవలగిరి వేంకటేశ్వరస్వామి ఆలయ ప్రాంగణంలో అంగరంగ వైభవంగా శ్రీ అలవేలు మంగ సమేత వేంకటేశ్వరస్వామి కళ్యాణ మహోత్సవంలో పాల్గొన్న కేశంపేట మాజీ జెడ్పిటిసి శ్రీమతి తాంద్ర విశాల శ్రవణ్ రెడ్డి దంపతులు. ఈ సందర్భంగా కేశంపేట సర్పంచ్ బొజ్జం సంతోష శ్రీశైలం, మాజీ సర్పంచ్ వెంకటరెడ్డి, పవన్ కుమార్ రెడ్డి, ఆలయ కమిటీ సభ్యులు విశాల దంపతులను స్వామి వారి ఆశీర్వచనాలు మరియు శాలువాతో సత్కరించారు. పెద్ద ఎత్తున గ్రామస్తులు, భక్తులు ఈ కళ్యాణ మహోత్సవంలో పాల్గొన్నారు.

# మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ దే విజయం

- రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ
- షాద్ నగర్ లో మీడియా సమావేశం
- వైద్య రంగంలో విప్లవాత్మక మార్పులు..
- మీకేం.. మంచి ఎమ్మెల్యే ఉన్నాడు - వీర్లపల్లి పనితీరుపై ప్రశంస
- మీడియా సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్ రెడ్డి రెడ్డి



**సి కే న్యూస్ షాద్ నగర్:ఫిబ్రవరి 6:** అధికారంలోకి వచ్చిన రెండేళ్లలో ఎన్నో అభివృద్ధి పనులను చేశాం. అదే మున్సిపాలిటీకి విజయం అందిస్తుందని మంత్రి దామోదర రాజనర్సింహ అన్నారు. శుక్రవారం షాద్ నగర్ లో ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్ రెడ్డిలతో కలిసి ఆయన మాట్లాడారు.. మున్సిపాలిటీ ఎన్నికలపై ఆయన మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా 75 నుంచి 80% సీట్లు కాంగ్రెస్ అందుకుంటుందని అన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామన్నారు. మహిళా సాధికారికత పేరిట రుణాలు, విద్యా, వైద్య రంగాల్లో పెను మార్పులు, ఉచిత బస్సు, గృహలక్ష్మి పథకాలు. పాలమూరు లాంటి వెనుకబడిన జిల్లాలో ఇంజనీరింగ్ కళాశాలలు, ట్రిబుల్ ఐటీ కళాశాల, ఏకీకృత పాఠశాలల నిర్మాణాలు, రేషన్ కార్డులు, ఉద్యోగాల నియామకాలు ఇలా అన్ని రంగాలలోనూ తమ ప్రభుత్వం సత్తా చాటిందన్నారు. అందుకే ఎక్కడ చూసినా కాంగ్రెస్ కు అనుకూల వాతావరణం కనిపిస్తుందని, అదే కాంగ్రెస్ కు విజయాన్ని అందిస్తుందని ఆయన పేర్కొన్నారు. మున్సిపాలిటీలలో ఏ వార్డుకు వెళ్లిన ప్రజల నుంచి మంచి స్పందన ఉందని, వారి సమస్యలు, కష్టాలు విని వాటిని పరిష్కరించేందుకు కృషి చేస్తున్నామని ఈ సందర్భంగా ఆయన వెల్లడించారు. సామాన్య ప్రజల అవసరాలను దృష్టిలో పెట్టుకొని వారి సంక్షేమం కోసం ప్రణాళికలు చేపట్టడం జరుగుతుందని మంత్రి వివరించారు.

వైద్య రంగాన్ని పూర్తిగా ప్రక్షాళన చేస్తున్నాం..

విప్లవాత్మక మార్పులు తీసుకొస్తున్నాం.. భవిష్యత్తులో అందరికీ అందుబాటులో వైద్యం ఉండేలా వైద్య రంగాన్ని తీర్చిదిద్దుతున్నాం.. భవిష్యత్తులో ఏ బాధితుడు కూడా వైద్యం అందుబాటులో లేక మరణించడం జరగదు.. అని రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ అన్నారు. షాద్ నగర్ పట్టణంలో 14 వ వార్డులో కాంగ్రెస్ అభ్యర్థి అందెమోహన్ కు మద్దతుగా ఇంటింటి ప్రచారంలో పాల్గొన్న ఆయన అనంతరం ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాపరెడ్డి లతో కలిసి మీడియా సమావేశంలో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉమ్మడి పాలమూరు జిల్లా లక్ష్యంగా వైద్య రంగాన్ని అందుబాటులోకి తీసుకొస్తున్నామని వెల్లడించారు. బాధితులు వైద్యం కోసం వివిధ ప్రాంతాల నుంచి హైదరాబాద్ గాంధీ, ఉస్మానియా ఆసుపత్రులకు రాకుండా జిల్లా కేంద్రాల్లోనే వైద్యం అందుబాటులో ఉండేలా ఆస్పత్రులను ఆధునీకరిస్తున్నట్లు తెలిపారు. ఆసుపత్రిలో అన్ని రకాల సేవ లు అందుబాటులో ఉంటాయన్నారు. వైద్యానికి సంబంధించి సౌత్ సెంట్రల్ గా పాలమూరు జిల్లా కేంద్రాన్ని ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఉమ్మడి పాలమూరు జిల్లాలో ఎవరికి వైద్యం అవసరమైన మహబూబ్ నగర్ ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లేలా వైద్యాన్ని అందుబాటులోకి తెస్తామన్నారు. అదేవిధంగా కల్ల పరీక్షలకు సంబంధించి ప్రత్యేక కేంద్రం, 80 డయాలసిస్ సెంటర్లను ఏర్పాటు చేస్తున్నట్లు వెల్లడించారు. ఉమా కేర్ సెంటర్ కూడా ఏర్పాటు చేస్తామన్నారు. అదేవిధంగా మండలాల వారిగా ఎక్కడ ఎలాంటి ఇబ్బందులు ఎదురైనా ఎనిమిదో నిమిషంలో అంబులెన్సులు అందుబాటులోకి వచ్చేలా ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. జాతీయ రహదారులపై ప్రమాద బాధితులకు అత్యవసర చికిత్సలు ఏర్పాటు చేసేలా శివారు ప్రాంతాలలో 200 పడకలతో ఆసుపత్రులను ఏర్పాటు చేయనున్నట్లు వెల్లడించారు. ఉస్మానియా, గాంధీ హాస్పిటల్ తరహాలోనే 32 డిపార్ట్మెంట్ లను ఏర్పాటు చేయనున్నట్లు వెల్లడించారు. 90% చికిత్సలు ఈ ఆసుపత్రిలోనే జరుగుతాయని ఆయన వెల్లడించారు. అదేవిధంగా గ్రామీణ వైద్యంపై ప్రత్యేక దృష్టి పెట్టి డయాబెటిక్ సెంటర్లు కూడా ఏర్పాటు చేస్తున్నట్లు వెల్లడించారు..

## పెబ్బేరు మున్సిపాలిటీపై కాంగ్రెస్ జెండా ఎగరవేయడం ఖాయం...

- పెబ్బేరు సంత స్థలాన్ని కబ్జా చేసి,అవినీతి అక్రమాలకు పాల్పడే అహంకారుల మాటలు నమ్మకండి...
- రెండేళ్ల కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో కేవలం పెబ్బేరు మున్సిపాలిటీకే 54 కోట్ల రూపాయల అభివృద్ధి పనులు చేపట్టాం...
- మరో 10 ఏళ్లు కాంగ్రెస్ ప్రభుత్వమే అధికారంలో ఉంటుంది...
- ప్రతిపక్షాల మాటలు నమ్మితే పట్టణాల అభివృద్ధి కుంటుపడుతుంది...
- కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్లను అఖండ మెజారిటీతో గెలిపించండి...
- వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి



**పెబ్బేరు ఫిబ్రవరి06 (సి కే న్యూస్)** జరగబోయే మున్సిపాలిటీ ఎన్నికలలో పెబ్బేరు మున్సిపాలిటీలోని 12 వార్డులకు సంబంధించి 12 మంది కౌన్సిలర్లు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులే గెలుస్తారని దాంతో పెబ్బేరు మున్సిపల్ పై కాంగ్రెస్ జెండా ఎగరవేయడం ఖాయమని వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి ధీమా వ్యక్తం చేశారు.మున్సిపల్ ఎన్నికల్లో భాగంగా శుక్రవారం పెబ్బేరు పట్టణంలోని 1,2,3,4,5,6వ వార్డులలో ఆయన ఎన్నికల ప్రచారం చేపట్టారు.ఈ సందర్భంగా గంధం కుసుమ ఉత్తమ్, రెండవ వార్డు అభ్యర్థి, సుమిత్రఎల్లారెడ్డి,మూడో వార్డు అభ్యర్థి వెంకటరమణ, నాల్గవ వార్డు అభ్యర్థి జములమ్మ, ఐదవ వార్డు అభ్యర్థి భాగ్యలక్ష్మి శివ, ఆరవ వార్డు అభ్యర్థి తాటికొండ కృష్ణ లను అఖండ మెజారిటీతో గెలిపించాలని ఆయన పేర్కొన్నారు.ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు శివసేన రెడ్డితో కలిసి అభ్యర్థుల తరపున ఇంటింటి ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...పెబ్బేరు పట్టణంలోని 30 ఎకరాల సంత స్థలాన్ని కబ్జా చేసి విలువైన భూమిని సొంతం చేసుకోవాలని చూసిన ఓ మాజీ మంత్రి నేడు పెబ్బేరు పట్టణంలో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థులను గెలిపించాలని కోరుతూ ప్రచారం చేయడం సిగ్గుచేటని ఆయన అన్నారు.పెబ్బేరు పట్టణంలో పదేళ్ల టిఆర్ఎస్ పార్టీ నాయకులు చేసిందేమీ లేదని ఇందిరమ్మ రాజ్యం రేవంత్ రెడ్డి సర్కార్ అధికారంలోకి వచ్చాక కేవలం రెండు సంవత్సరాలలోనే పెబ్బేరు మునిసిపాలిటీలో కేవలం పెబ్బేరు మున్సిపాలిటీలోనే 54 కోట్ల రూపాయల అభివృద్ధి పనులు చేపట్టినట్లు వారు పేర్కొన్నారు.పెబ్బేరు పట్టణంలోని మున్సిపాలిటీలో అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు రేషన్ కార్డులు ఉచిత విద్యుత్తు సన్న బియ్యం పంపిణీ మహిళలకు వడ్డీ లేని రుణాలు,ఆర్టీసీలో ఉచిత ప్రయాణం లాంటి అనేక సంక్షేమ పథకాలు నేడు ఇంటింటికి అందుతున్నాయని అన్నారు.అవినీతిపరుల మోసపూరిత మాటలు నమ్మకుండా కాంగ్రెస్ పార్టీ బలపరిచిన కౌన్సిలర్ అభ్యర్థులను గెలిపించుకుంటేనే పెబ్బేరు మున్సిపాలిటీ పూర్తి స్థాయిలో అభివృద్ధి చెందుతుందని వారు సూచించారు.కార్యక్రమంలో పెబ్బేరు మార్కెట్ యార్డ్ అధ్యక్షురాలు ప్రమోదిని రెడ్డి,ఉపాధ్యక్షుడు విజయవర్ధన్ రెడ్డి,పెబ్బేరు పట్టణ మాజీ అధ్యక్షులు వెంకట్రాములు,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్,జిల్లా కాంగ్రెస్ మహిళా సమాఖ్య అధ్యక్షురాలు శ్రీలత, రంజిత్ కుమార్, దయాకర్ రెడ్డి,గంధం రాజశేఖర్,సురేందర్ గౌడ్,రాంచంద్రారెడ్డి, సాయిచరణ్ రెడ్డి, మణిగిల్ల తిరుపతిరెడ్డి, యుగేందర్ రెడ్డి, యాపర్ల రాంరెడ్డి, గుమ్మడం వెంకటరామిరెడ్డి,శ్రీహరి రాజు,రాజశేఖర్ రెడ్డి,పట్టణ మాజీ కౌన్సిలర్, మహిళలు,యువకులు కాంగ్రెస్ పార్టీ నాయకులు పెద్దలు పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

## 30వార్డులో ప్రత్యర్థులకు శిరీ"షాక్"!

- ఏదులాపురంలో ముగిసిన విపక్షాల కథ.. కాంగ్రెస్‌లోకి క్యూ
- మంత్రి పొంగులేటి సమక్షంలో 'చేయి' కలిపిన తప్పెట్ల గిడ్జన్ (మున్నా)
- బీఆర్ఎస్, సిపిఐ పార్టీల నుంచి కాంగ్రెస్ లోకి 40 కుటుంబాలు
- శిరీషా రెడ్డి దూకుడుతో ప్రతిపక్షాలకు ముచ్చెమటలు

**సికె న్యూస్ ప్రతినిధి ఖమ్మం :** ఏదులాపురం మున్సిపల్ ఎన్నికల కురుక్షేత్రంలో అప్పుడే ఫలితం తేలిపోయిందా? అంటే అవుననే అంటున్నాయి 30వ వార్డు రాజకీయ పరిణామాలు. కాంగ్రెస్ అభ్యర్థిని కొట్టం శిరీషా రెడ్డి ప్రత్యర్థులకు ఊహించని విధంగా "షాక్" ఇచ్చారు. ఎన్నికల తేదీ దగ్గర పడుతున్న కొద్దీ ప్రతిపక్ష పార్టీలను ఖాళీ చేస్తూ, వార్డులో తన విజయకేతనాన్ని ఖాయం చేసుకుంటున్నారు.

మంత్రి సమక్షంలో భారీ చేరికలు

శుక్రవారం ఖమ్మంలోని మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి క్యాంపు కార్యాలయం కీలక రాజకీయ మార్పుకు వేదికైంది. బీఆర్ఎస్ కీలక నేత తప్పెట్ల గిడ్జన్ (మున్నా) ఆధ్వర్యంలో బీఆర్ఎస్, సీపీఐ పార్టీలకు చెందిన ముఖ్య నేతలు, సుమారు 40 కుటుంబాలు మంత్రి సమక్షంలో కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నాయి. స్వయంగా మంత్రి పొంగులేటి వారికి కండువాలు కప్పి ఆహ్వానించడంతో వార్డులో కాంగ్రెస్ శ్రేణుల్లో కొత్త ఉత్సాహం నెలకొంది.

గెలుపు ముంగిట శిరీషా రెడ్డి

ఒకేసారి 40 కుటుంబాలు పార్టీలో చేరడంతో 30వ వార్డులో విపక్షాలు డీలా పడ్డాయి. అభ్యర్థిని శిరీషా రెడ్డి వ్యూహాత్మకంగా ముందుకు సాగుతుండటంతో ప్రత్యర్థులకు పాలుపోని పరిస్థితి నెలకొంది. "అభివృద్ధికి ఆకర్షితులయ్యే తాము కాంగ్రెస్‌లో చేరుతున్నామని, శిరీషా రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించుకుంటామని" ఈ సందర్భంగా పార్టీలో చేరిన నేతలు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో కొట్టం శిరీషా రెడ్డితో పాటు పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## రంగు రంగుల కండువాల 'సొల్లు పురాణం' నమ్మొద్దు!

- పదేళ్లు పాలించి 'పట్టా' ఇవ్వని దొరలు.. ఇప్పుడు ఓట్ల కోసం వస్తారా?
- అధికారం మనది.. అభివృద్ధి చేసేది మనమే..
- ప్రతిపక్షాల మాయమాటలపై మంత్రి పొంగులేటి నిప్పులు



**సికె న్యూస్ ప్రతినిధి పాల్వంచ :** "ఎన్నికలు రాగానే చుట్టాల్లా వస్తారు.. రంగు రంగుల కండువాలు మార్చి మాయమాటలు చెబుతారు.. పదేళ్లు అధికారంలో ఉండి పేద ప్రజలకు రేషన్ కార్డు ఇవ్వాలన్న జ్ఞానం లేని ఆ 'దొర'లు, ఇప్పుడు ఏ ముఖం పెట్టుకుని ఓట్లు అడుగుతున్నారు?" అని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి ప్రతిపక్షాలపై నిప్పులు చెరిగారు. శుక్రవారం కొత్తగూడెం కార్పొరేషన్ ఎన్నికల ప్రచారంలో భాగంగా పాల్వంచలో నిర్వహించిన రోడ్ షోలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రత్యర్థుల వైఫల్యాలను ఎండగడుతూ వ్యాఖ్యలు చేశారు.

కత్తి ఒకరికిచ్చి.. యుద్ధం చేయమంటే కుదురుతుందా?

"రాష్ట్రంలో ఉన్నది ప్రజా ప్రభుత్వం. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రిగా మీ శీనన్న మీ వారు. కత్తి ఒకరి చేతికి ఇచ్చి, యుద్ధం నన్ను చేయమంటే నేను చేయలేను. ప్రభుత్వం మనదైనప్పుడే అభివృద్ధి సాధ్యం. ఓట్ల కోసం వచ్చే రకరకాల వ్యక్తుల 'సొల్లు పురాణం' నమ్మకండి. అధికారం లేని వారికి ఓటేస్తే అభివృద్ధి కుంటుపడుతుంది. హస్తం గుర్తును గెలిపిస్తేనే మీ సమస్యలు తీర్చే బాధ్యత నేను తీసుకుంటాను.

పదేళ్ల అన్యాయానికి చరమగీతం పాడుదాం

"పదేళ్లుగా నా పేద చెల్లెమ్మలు ఇందిరమ్మ ఇళ్ల కోసం కళ్లు కాయలు కాసేలా ఎదురుచూశారు. ఆనాడు పట్టించుకోని వారు, నేడు మీ ముందుకు వస్తున్నారు. గత ప్రభుత్వం అసంపూర్తిగా వదిలేసిన బ్రిడ్జిలు, అస్తవ్యస్తమైన రోడ్లే వారి అసమర్థతకు సాక్ష్యం. సర్వే నంబర్ 727 భూ సమస్యను ఏళ్ల తరబడి ఎందుకు గాలికొదిలేశారు? మీ ఇంటి పెద్ద కొడుకుగా ఈ సమస్యను శాశ్వతంగా పరిష్కరించి, సాగులో ఉన్న ప్రతి నిరుపేదకు పట్టా ఇచ్చే బాధ్యత నాది."

మాయ మాటలకి కాలం చెల్లింది

"రంగులు మార్చే నాయకులకు ఈ ఎన్నికల్లో బుద్ధి చెప్పాలి. ఏప్రిల్ నుంచి రెండో విడత ఇందిరమ్మ ఇళ్లు ఇస్తాం. 25 ఏళ్లుగా ఎన్నికల్లేక వెనుకబడ్డ పాల్వంచకు నిధుల ప్రవాహం రావాలన్నా, ఇళ్ల పట్టాలు అందాలన్నా కాంగ్రెస్ పార్టీ, మిత్రపక్షమైన సీపీఎం పార్టీ అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించాలి" అని మంత్రి పిలుపునిచ్చారు.

## వీధుల్లో పోలీసులు...ప్రజల్లో భరోసా!

- అడుగడుగునా నిఘా.. కట్టుదిట్టంగా వాహన తనిఖీలు
- రాత్రింబవళ్లు గస్తీ.. నేరగాళ్లల్లో వెరపు




**శేరిలింగంపల్లి, ఫిబ్రవరి 06: సి కే న్యూస్ :**అనుమానాస్పద కదలికలపై నిఘా పెంచే లక్ష్యంతో సైబరాబాద్ పోలీసులు క్షేత్రస్థాయిలో విజిబుల్ పోలీసింగ్‌ను విస్తృతంగా అమలు చేస్తున్నారు. విజిబుల్ పోలీసింగ్ పై ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.
కేపీహెచ్‌బీ, బాచుపల్లి, బాలానగర్, నార్సింగి, కూకట్‌పల్లి సహా పలు పోలీస్ స్టేషన్ల పరిధిలో ప్రత్యేక తనిఖీలు నిర్వహిస్తూ అప్రమత్తంగా గస్తీ కాస్తున్నారు. కేపీహెచ్‌బీ పోలీస్ స్టేషన్ పరిధిలోని నెక్సస్ మాల్ వద్ద ఇన్ స్పెక్టర్ రాజశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో వాహనాల తనిఖీలు నిర్వహించారు. అలాగే బాచుపల్లి ఇన్ స్పెక్టర్ సతీష్ కుమార్ ఆధ్వర్యంలో బాచుపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని హిల్ కౌంటీ ప్రాంతంలో విస్తృతంగా వాహనాల చెకింగ్ చేపట్టారు. బాలానగర్ పోలీస్ స్టేషన్ ఇన్ స్పెక్టర్ నరసింహ రాజు సిబ్బందితో కలిసి నార్సాపూర్ క్రాస్ రోడ్స్ వద్ద ప్రత్యేక విజిబుల్ పోలీసింగ్ నిర్వహించి అనుమానాస్పద కదలికలపై నిఘా పెట్టారు. వాహనాల పత్రాలు పరిశీలిస్తూ ప్రజల భద్రతకు భంగం కలగకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటున్నారు. సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో విజిబుల్ పోలీసింగ్ నిరంతరం కొనసాగుతాయని పోలీసులు తెలిపారు.


## పాత కక్షతో యువకుడి హత్య: నిందితుడిని అరెస్ట్ చేసిన బొల్లారం పోలీసులు

**శేరిలింగంపల్లి, ఫిబ్రవరి 06: సి కే న్యూస్** మద్యం మత్తులో మొదలైన గొడవ, పాత కక్ష చివరకు ఒక యువకుడి ప్రాణం తీసింది. ఖాజిపల్లి గ్రామం, జీఎంఆర్ కాలనీ ప్రాంతంలో కలకలం రేపిన ఈ హత్య కేసును ఐడీఏ బొల్లారం పోలీసులు కేవలం రెండు రోజుల్లోనే ఛేదించి, నిందితుడిని అరెస్ట్ చేశారు. ఐడీఏ బొల్లారం ఇన్‌స్పెక్టర్ రవీందర్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. నేపాల్‌కు చెందిన దీపన్ తప (26) అనే యువకుడు ఈ నెల 4వ తేదీన ఖాజిపల్లి గ్రామం జీఎంఆర్ కాలనీ సమీపంలోని నిర్మానుష్య ప్రాంతంలో తీవ్ర రక్తస్రావంతో శవమై కనిపించాడని తెలిపారు.




స్థానికులు ఇచ్చిన సమాచారంతో వెంటనే రంగంలోకి దిగిన పోలీసులు, ఘటనా స్థలాన్ని పరిశీలించి దర్యాప్తు ప్రారంభించారు. ఈ కేసు దర్యాప్తు లో అమీన్‌పూర్ డీఐ సత్యనారాయణ, పటాన్‌చెరు డీఐ రాజు, సిబ్బంది సాంకేతిక ఆధారాల సాయంతో గొల్లగూడెంకు చెందిన వరకంటి దిలీప్ (26)ను నిందితుడిగా గుర్తించి, శుక్రవారం మధ్యాహ్నం అదుపులోకి తీసుకున్నారు. పోలీసుల విచారణలో నిందితుడు తన నేరాన్ని అంగీకరించాడు. నిందితుడు దిలీప్, మృతుడు దీపన్ తప గతంలో స్నేహితులని, మద్యం తాగే సమయంలో జరిగిన గొడవ కారణంగా దీపన్ పై దిలీప్ పగ పెంచుకున్నాడని విచారణలో తేలింది.
ఈ నెల 3వ తేదీ రాత్రి, మద్యం తాగుదామని దీపన్‌ను నమ్మించిన దిలీప్ తన స్కూటీపై నిర్మానుష్య ప్రాంతానికి తీసుకెళ్లాడు. అక్కడ ఇద్దరూ కలిసి మద్యం సేవించిన తర్వాత, దీపన్ మత్తులోకి జారుకోగానే దిలీప్ ముందస్తు పథకం ప్రకారం రాయితో తలపై బలంగా కొట్టి హత్య చేశాడు. అనంతరం ఎవరికీ అనుమానం రాకుండా మృతుడి ఫోన్‌ను దారిలో విసిరేసి అక్కడి నుంచి పారిపోయాడని తెలిపారు. నిందితుడిని అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలిస్తున్నట్లు ఇన్‌స్పెక్టర్ తెలిపారు.

**ఫిబ్రవరి (07) సి కే న్యూస్ అబ్దుల్లా ఉస్మాన్ నారాయణఖేడ్ జిల్లా సంగారెడ్డి.**
నారాయణఖేడ్ మున్సిపల్ ఎన్నికల వేళ రాజకీయ వాతావరణం రోజురోజుకూ వేడెక్కుతోంది. ముఖ్యంగా పలు వార్డుల్లో వీధివీధి తిరిగితే ప్రజల నోళ్లలో ఒకే మాట వినిపిస్తోంది --- "మాకు ఏ ఐ ఎం ఐ ఎం కావాలి... కైట్ గుర్తుకే ఓటు వేస్తాం" అని ప్రజలు స్పష్టంగా చెబుతున్నారు.




స్థానిక సమస్యల పరిష్కారం, మైనారిటీలు మరియు బలహీన వర్గాల అభివృద్ధి, పారదర్శక సేవలందించడంలో ఏ ఐ ఎం ఐ ఎం పార్టీపై ప్రజలకు విశ్వాసం పెరిగిందని కనిపిస్తోంది. తాగునీరు, రోడ్లు, డ్రైనేజ్, వీధి దీపాలు, పాఠశాలల అభివృద్ధి వంటి మౌలిక వసతుల కోసం ప్రజలు ఈసారి మార్పు కోరుకుంటున్నారు.
ప్రతి గల్లీ, ప్రతి బస్తీలో ప్రజలు ఏ ఐ ఎం ఐ ఎం అభ్యర్థులకు ఉత్సాహంగా స్వాగతం పలుకుతూ, "ఈసారి మా ఓటు కైట్‌కే" అని బహిరంగంగా ప్రకటిస్తున్నారు. యువత, మహిళలు, వృద్ధులు కూడా పెద్దఎత్తున మద్దతు తెలుపుతున్నారు.
నారాయణఖేడ్ ప్రజల మాటల్లో ఒక స్పష్టత కనిపిస్తోంది --- అభివృద్ధి కోసం, న్యాయం కోసం, తమ హక్కుల కోసం ఏ ఐ ఎం ఐ ఎం ను గెలిపించాలని సంకల్పం వ్యక్తం చేస్తున్నారు.
మున్సిపల్ ఎన్నికల గెలిపించాలని ప్రజలు సిద్ధమవుతున్నారు.

# గెలిపించే బాధ్యత మీది.. అభివృద్ధి నాది!

- ఏదులాపురం మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో మంత్రి పొంగులేటి
- బీఆర్ఎస్ పాలనపై ధ్వజం.. అర్హులందరికీ ఇందిరమ్మ ఇళ్లు ఇస్తామని హామీ



**సికె న్యూస్ ప్రతినిధి ఏదులాపురం :** "గత పదేళ్ల పాలనలో పేదలకు రేషన్ కార్డులు ఇవ్వాలనే కనీస జ్ఞానం కూడా ఆనాటి 'దొర'కు లేకపోయింది. కానీ మా ప్రజా ప్రభుత్వంలో అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇందిరమ్మ ఇల్లు, ఇళ్ల స్థలాలు ఇచ్చే బాధ్యత నాది. మీరు అభ్యర్థులను గెలిపించండి.. ఈ ప్రాంతాన్ని అభివృద్ధి చేసే బాధ్యత నేను తీసుకుంటాను" అని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు. మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా శుక్రవారం సాయంత్రం ఏదులాపురం మున్సిపాలిటీలోని 1,21,19,18,31,32,17,14,16వ వార్డుల్లో ఆయన విస్తృతంగా రోడ్ షో నిర్వహించారు.

**మాయ మాటలు నమ్మొద్దు..**

రెడ్డిపల్లి (1వ వార్డు) నుంచి ప్రారంభమైన ఈ రోడ్ షో ముత్తగూడెం, గొల్లగూడెం, బారుగూడెం మీదుగా ఏదులాపురం, మద్దులపల్లి, తెల్దారుపల్లి వరకు కొనసాగింది. ఈ సందర్భంగా ప్రధాన కూడళ్లలో ఏర్పాటు చేసిన బహిరంగ సభల్లో మంత్రి మాట్లాడుతూ.. ఎన్నికలు రాగానే రంగు రంగుల కండువాలు వేసుకుని మాయ మాటలు చెప్పేందుకు వస్తారు. గతంలో 'వరి వేస్తే ఉరి' అని రైతులను భయపెట్టిన వారు నేడు ఏ మొహం పెట్టుకుని ఓట్లు అడుగుతున్నారు?" అని ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వం మద్దతు ధరతో పాటు బోనస్ ఇచ్చి రైతులను ఆదుకుంటోందని గుర్తు చేశారు.

**సొంతింటి కల నెరవేరుస్తాం..**

పేదల సొంతింటి కల నెరవేర్చడమే లక్ష్యంగా ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని అమలు చేస్తున్నామని మంత్రి తెలిపారు. ఏదులాపురం మున్సిపాలిటీలో మొదటి విడత కింద ఇప్పటికే 587 ఇళ్లు మంజూరు చేశామని, ఎన్నికల కోడ్ ముగిసిన వెంటనే రెండో విడత జాబితాను విడుదల చేస్తామని ప్రకటించారు. ఇళ్ల స్థలాలు లేని అర్హులైన పేదలకు స్థలాలు కేటాయిస్తామని భరోసా ఇచ్చారు.

**హోరెత్తిన రోడ్ షో..**

మంత్రి పర్యటనకు ప్రజల నుంచి విశేష స్పందన లభించింది. మహిళలు హారతులతో స్వాగతం పలకగా, పార్టీ శ్రేణులు బాణసంచా కాల్చి, నినాదాలతో హోరెత్తించారు. ఆయా వార్డుల అభ్యర్థులు, పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# హైదరాబాద్ అభివృద్ధికి రెండేళ్లలో 20 వేల కోట్లు: డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క







- ప్రపంచంలో మేటి నగరాలతో హైదరాబాద్ మహానగరం పోటీ పడుతుంది
- శేరిలింగంపల్లి, ఫిబ్రవరి 06: న్యూస్ ఇండియా ప్రతినిధి కే. వినోద్ కుమార్
- 27 మునిసిపాలిటీల విలీనం చారిత్రాత్మక నిర్ణయం
- క్రేడాయ్ (ఎతీవఋఱ) ప్రాపర్టీ ఎగ్జిబిషన్ షో లో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు

**సి కే న్యూస్** హైదరాబాదు నగరాభివృద్ధికి ప్రజా ప్రభుత్వం రెండు సంవత్సరాల వ్యవధిలోనే 20వేల కోట్లు కేటాయించాం, ఇందులో అనేక పనులు పూర్తికాగా మరికొన్ని పనులు ప్రగతిలో ఉన్నాయని, ఈ తరహాలో హైదరాబాదు నగర అభివృద్ధికి నిధులు కేటాయించడం రాష్ట్ర చరిత్రలో ఎన్నడూ జరగలేదని డిప్యూటీ సీఎం తెలిపారు. శుక్రవారం హైటెక్స్ లో క్రెడాయ్ ప్రాపర్టీ ఎగ్జిబిషన్ షో సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు.
జిహెచ్ఎంసి పరిధిలో 1950.52 కోట్లు, హెచ్ ఎం డబ్ల్యు ఎస్ ఎస్ బి(హైదరాబాద్ మెట్రోపాలిటన్ వాటర్ సప్లై అండ్ సీవరేజ్ బోర్డు) పరిధిలో 12,500 కోట్లు, హెచ్ఎండిఏ పరిధిలో 4,3365 కోట్ల రూపాయలు కేటాయించినట్లు తెలిపారు. హైదరాబాదు నగరం పెట్టుబడులు, ప్రతిభ, జీవన ప్రమాణాల్లో నాణ్యత విషయంలో దేశంలోని నగరాలతోనే మాత్రమే కాదు ప్రపంచంలోని అగ్ర నగరాలతో హైదరాబాద్ మహానగరం పోటీ పడుతుందని డిప్యూటీ సీఎం వివరించారు. హైదరాబాద్ మహానగరం చుట్టుపక్కల ఉన్న 27 పట్టణ స్థానిక సంస్థలను గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ లో విలీనం చేయడం ఓ చారిత్రాత్మక నిర్ణయమని డిప్యూటీ సీఎం అభివర్ణించారు. ఈ గొప్ప నిర్ణయం ద్వారా నగరంలోని పౌరులకు ఒకే విధమైన పౌర సేవలు, సమగ్ర ప్రణాళిక, ఔటర్ రింగ్ రోడ్డు పరిధిలో ఒకే అభివృద్ధి దృక్పథం సాధ్యం అయ్యాయి అన్నారు.
ఈ రోజు హైదరాబాద్ దేశంలో అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న, పెట్టుబడులకు అనుకూలమైన నగరాలలో ఒకటిగా నిలుస్తోంది. ఇది యాదృచ్ఛికంగా జరిగినది కాదు. దశాబ్దాల పాటు సాగిన సంస్థాగత నిర్మాణం, ప్రజాస్వామ్య పాలన, మరియు సమగ్ర అభివృద్ధిపై ప్రజా ప్రభుత్వం నిబద్ధత ఫలితమే ఇది అన్నారు.
ఈ రోజు మన అభివృద్ధి గతంలోని దూరదృష్టి గల నాయకత్వం వేసిన బలమైన పునాదులపై నిలబడి ఉంది, ప్రస్తుత ప్రభుత్వం పారదర్శకత, బాధ్యతాయుత పాలన, ప్రజాకేంద్రిత పాలనపై పెట్టిన దృష్టి ఈ పునాదులను మరింత బలోపేతం చేస్తుందని తెలిపారు.
నగరాభివృద్ధి అనేది న్యాయమైనది, సమతుల్యమైనది, అందరికీ అందుబాటులో ఉండాలనే మా నమ్మకాన్ని మున్సిపాలిటీల విలీనం ప్రతిబింబిస్తుంది అన్నారు.
ప్రజలు ఎక్కడ నివసిస్తున్నారనే అంశంతో సంబంధం లేకుండా ఈ రోజు హైదరాబాద్‌ను విడివిడిగా ఉన్న సంపన్న ప్రాంతాల సమాహారంగా కాదు, ఒకటిగా అనుసంధానమైన, సమగ్రంగా అభివృద్ధి చెందుతున్న మహానగరంగా తీర్చిదిద్దుతున్నాం అని వివరించారు.
హైదరాబాద్ సిటీ ఇన్నోవేటివ్ అండ్ ట్రాన్స్‌ఫార్మేటివ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ప్రోగ్రాం ( హెచ్- సిఐటిఐ) కింద, ?7,032 కోట్లకు పైగా పెట్టుబడితో 45 ప్రధాన ఫ్లైఓవర్లు, అండర్‌పాసులు మరియు 10 రోడ్డు విస్తరణ ప్రాజెక్టులను అమలు చేస్తున్నాం అని డిప్యూటీ సీఎం వివరించారు.
ఈ అభివృద్ధి నగరమంతటా సమతుల్యంగా సాగుతోంది అన్నారు.
హైదరాబాద్‌లో కేబీఆర్ పార్క్ పరిసరాల్లోని ప్రాజెక్టులు ట్రాఫిక్ రద్దీని రూ. 1090 కోట్లు వెచ్చించి నియంత్రణ పనులు చేపడుతున్నామని తెలిపారు.
పడమటి కారిడార్‌లో ఐఐఐటి మరియు ఖాజాగూడ వద్ద రూ.837 కోట్లతో మల్టీలెవల్ ఫ్లైఓవర్లు నాలెడ్జ్ ఎకానమీకి తోడ్పడుతున్నాయి, మరో 70 కోట్లతో వెస్ట్రన్ సిటీలో ప్రధాన రోడ్ల విస్తరణ పనులు జరుగుతున్నాయని తెలిపారు.
ఉత్తర భాగంలో ఆర్మీ ఆర్డినెన్స్ సెంటర్ సమీపంలోని ప్రత్యామ్నాయ రహదారి నెట్‌వర్క్‌లు ఏళ్లనాటి ట్రాఫిక్ సమస్యలను నివారించేందుకు రూ.960 కోట్లతో పనులు చేపట్టినట్టు వివరించారు.
తూర్పు హైదరాబాద్‌లో టీకేఆర్ కాలేజ్, గాయత్రి నగర్, మండమల్లమ్మ జంక్షన్ వద్ద ఫ్లైఓవర్లు కనెక్టివిటీని మెరుగుపరిచేందుకు రూ 416 కోట్లతో పనులు చేపట్టినట్టు తెలిపారు.
దక్షిణ భాగంలో, వేగంగా విస్తరిస్తున్న పట్టణాభివృద్ధికి రోడ్డు విస్తరణ ప్రాజెక్టులను రూ .863 కోట్లతో చేపట్టినట్టు వివరించారు.
ఇది నగరమంతటా జరుగుతున్న సమిష్టి ప్రయత్నం. ఏ ప్రాంతాన్నీ నిర్లక్ష్యం చేయడం లేదు. ఏ సముదాయాన్నీ మరిచిపోవడం లేదు అని తెలిపారు.
ఈ పెట్టుబడులు ప్రయాణ సమయాన్ని తగ్గిస్తున్నాయి, లాజిస్టిక్స్‌ను మెరుగుపరుస్తున్నాయి, ఆర్థిక కార్యకలాపాలను బలోపేతం చేస్తున్నాయి, భూవిలువలను పెంచుతున్నాయి. అంతకన్నా ముఖ్యంగా విద్యార్థులు, కార్మికులు, వ్యాపారవేత్తలు, కుటుంబాలు వంటి సాధారణ ప్రజల రోజువారీ జీవితాన్ని మెరుగుపరుస్తున్నాయి అన్నారు.
తెలంగాణ రైజింగ్ విజన్ 2047 కింద, క్యూర్ – ప్యూర్ – రేర్ వ్యూహం రాష్ట్ర అభివృద్ధిలో కోర్ అర్బన్ రీజియన్ ఎకానమీని కేంద్రంగా ఉంచుతోందనీ తెలిపారు.
ఆర్థిక వృద్ధి సామాజిక న్యాయం, సమాన అవకాశాలతో పాటు సాగాలన్న ప్రజా ప్రభుత్వం దీర్ఘకాలిక విశ్వాసానికి ఇది ప్రతిబింబం అన్నారు.
హైదరాబాద్ తెలంగాణకు ఉపాధి, ఆవిష్కరణలు, గ్లోబల్ పెట్టుబడుల ప్రధాన ఇంజిన్‌గా కొనసాగుతుంది, అదే సమయంలో అభివృద్ధి ఫలాలు సమాజంలోని ప్రతి వర్గానికి చేరేలా చూస్తుంది అని భరోసా ఇచ్చారు.
అయితే, మౌలిక సదుపాయాలే గొప్ప నగరాన్ని నిర్మించవు, ప్రజలతో ముఖ్యంగా అత్యంత బలహీన వర్గాలతో నగరం ఎలా వ్యవహరిస్తుందన్నదే దాని గొప్పతనానికి ప్రమాణం అని డిప్యూటీ సీఎం పేర్కొన్నారు.
అందుకే 2047 వరకు దృష్టిలో ఉంచుకుని, వరదల భద్రత, వాతావరణ అనుకూలత కోసం ప్రత్యేకంగా లోతట్టు, వెనుకబడిన ప్రాంతాలకు ఉపయోగపడేల సమగ్ర స్టార్మ్ వాటర్ మాస్టర్ ప్లాన్‌ను సిద్ధం చేస్తున్నాం అన్నారు.
అలాగే, యు.ఎం.టి.ఏ ద్వారా సమగ్ర స్పేషియల్ మాస్టర్ ప్లాన్, బ్లూ-గ్రీన్ మాస్టర్ ప్లాన్, మరియు సమగ్ర మొబిలిటీ ప్లాన్‌లను అభివృద్ధి చేస్తున్నాం, అభివృద్ధి క్రమబద్ధంగా, పర్యావరణ బాధ్యతతో, అందుబాటులో ఉండేలా చేయడానికి.
ఈ చర్యలు దీర్ఘకాలిక ప్రణాళికలు, సంస్థాగత బలోపేతం, స్థిరమైన అభివృద్ధిపై మా ప్రభుత్వ నిబద్ధతను చాటుతున్నాయి అని డిప్యూటీ సీఎం పేర్కొన్నారు.
గ్రీన్ బిల్డింగ్స్ బాధ్యతాయుత అభివృద్ధి, ఉత్తమ పట్టణ రూపకల్పనను మేము ప్రోత్సహిస్తున్నాం. వృద్ధి స్థిరంగా ఉండాలి. అభివృద్ధి నైతికంగా ఉండాలి. పురోగతి మానవీయంగా ఉండాలి అనీ డిప్యూటీ సీఎం అన్నారు.
ఈ రోజు హైదరాబాద్ ఇతర భారతీయ నగరాలతో మాత్రమే కాదు పెట్టుబడులు, ప్రతిభ, జీవన నాణ్యత కోసం ప్రపంచంలోని అగ్ర నగరాలతో పోటీపడుతోంది అన్నారు.
ఈ పోటీలో విజయం సాధించాలంటే మూలధనం, సాంకేతికతతో పాటు ప్రజాసంస్థలపై నమ్మకం, సామాజిక సౌహార్దం, రాజకీయ స్థిరత్వం కూడా అవసరం, అదంతా అందించడానికి మా ప్రభుత్వం పూర్తిగా కట్టుబడి ఉంది అని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తెలిపారు.
దేశంలోనే అత్యంత నివసించదగిన, పెట్టుబడులకు అనుకూలమైన, మంచి పాలనతో కూడిన నగరంగా హైదరాబాద్‌ను తీర్చిదిద్దడం సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం లక్ష్యం అన్నారు.
మేము కేవలం ఫ్లైఓవర్లు, రహదారులు మాత్రమే నిర్మించడం లేదు. పాలనపై విశ్వాసాన్ని పునర్నిర్మిస్తున్నాం. ప్రజాసంస్థలపై నమ్మకాన్ని పునరుద్ధరిస్తున్నాం. ప్రభుత్వం ప్రజల సేవ కోసమే ఉందన్న భావనను మరలా స్థిరపరుస్తున్నాం అన్నారు.
స్మార్ట్, స్థిరమైన, సమగ్ర, న్యాయసమ్మతమైన భవిష్యత్‌కు సిద్ధమైన హైదరాబాద్‌కు మేము పునాదులు వేస్తున్నాం అని తెలిపారు.
ప్రభుత్వం, పరిశ్రమలు, పౌరులు ప్రజాస్వామ్యం, సామాజిక న్యాయం, రాజ్యాంగ విలువల మార్గనిర్దేశంలో కలిసి హైదరాబాద్‌ను నిజంగా ప్రపంచ స్థాయి నగరంగా తీర్చిదిద్దుదాం అని డిప్యూటీ సీఎం పునరుద్ఘాటించారు. రియల్ ఎస్టేట్ రంగంలో ఉన్న వారి సమస్యలను పరిష్కరించేందుకు ప్రభుత్వం సదాసిద్ధంగా ఉంది, మున్సిపాలిటీ ఎన్నికల బిజీ ఉన్నప్పటికీ తనతో పాటు సీనియర్ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి సైతం ఈ సమావేశానికి హాజరు అయ్యాము అంటే ఈ రంగం పట్ల ప్రభుత్వానికి ఉన్న ఆసక్తి ఎలాంటిదో స్పష్టం అవుతుందని డిప్యూటీ సీఎం తెలిపారు.


## మహిళల్లో సున్తీ ని నిషేధించాలని ఐక్యరాజ్య సమితి ఎందుకు అంటోంది?



ప్రపంచ జనాభాలో ప్రతి 20 మంది మహిళల్లో (బాలికలు సహా) ఒకరు 'సున్తీ' అనే ఆచారానికి బాధితులేనని ఐక్యరాజ్య సమితి అంచనా. 'సున్తీ' చేయడం అంటే మహిళల జననేంద్రియంలో క్లైటోరిస్ అనే భాగాన్ని కత్తిరించడం. దీన్నే ఆంగ్లంలో 'ఫీమేల్ జెనిటల్ మ్యూటిలేషన్' (ఎఫ్‌జీఎం)గా వ్యవహరిస్తున్నారు. ఈ ఆచారాన్ని పాటించే కుటుంబాల్లో చాలావరకు ఊహ తెలియని వయసు లోనే (ఆరు, ఏడేళ్లప్పుడే) బాలికలకు 'సున్తీ' చేస్తారు. కొందరికి యుక్త వయసొచ్చాక చేస్తారు. శారీరకంగా, మానసికంగా మహిళల్లో జీవితాంతం అది ప్రభావం చూపుతుంది. వారి లైంగిక జీవితం పై ప్రభావం చూపుతుంది. స్త్రీ జననేంద్రియం భాగాన్ని కోసివేయడం లేదా చర్మాన్ని తొలగించడాన్ని ఎఫ్‌జీఎంగా వ్యవహరించాలి అని ఐక్యరాజ్య సమితి నిర్వచించింది. అలా చేయడాన్ని మానవ హక్కుల ఉల్లంఘన చర్యగా ఐక్యరాజ్యసమితి పరిగణిస్తోంది. ప్రపంచ వ్యాప్తంగా ఎఫ్‌జీఎం పద్ధతికి ముగింపు పలుకుతూ, 2012 డిసెంబర్‌లో ఐక్యరాజ్యసమితి జనరల్ అసెంబ్లీలో తీర్మానాన్ని ఆమోదించింది. దానిని పూర్తిగా నిర్మూలించేందుకు, అందుకోసం ప్రజల్లో చైతన్యం కలిగించేందుకు యేటా ఫిబ్రవరి 6 ను 'ఇంటర్నేషనల్ డే ఆఫ్ జీరో టోలరన్స్ ఫర్ ఎఫ్‌జీఎం'గా జరుపుకోవాలని పిలుపునిచ్చింది. స్త్రీ జననేంద్రియ భాగాల్ని తొలగించడం...స్త్రీ జననేంద్రియంలో వెలుపలి భాగాన్ని కోసివేయడం లేదా చర్మాన్ని తొలగించడాన్ని 'ఫీమేల్ జెనిటల్ మ్యూటిలేషన్' (ఎఫ్‌జీఎం)గా వ్యవహరించాలి అని ఐక్యరాజ్యసమితి నిర్వచించింది. యోని శీర్షం వెలుపలి భాగాన్ని కోసి వేయడం, లేదా అక్కడి చర్మాన్ని తొలగించడం 'సున్తీ' లో భాగమే. 'సున్తీ' చేస్తున్నప్పుడు కనీసం మత్తు మందు కూడా ఇవ్వరు. పూర్తి స్పృహలో ఉన్నప్పుడే అమ్మాయిలు తీవ్రమైన నొప్పిని భరించాల్సి ఉంటుంది. బ్లేడ్, కత్తి ఉపయోగించి నాటు పద్ధతిలో 'సున్తీ' చేస్తుంటారు. ఆ తర్వాత నొప్పి నుంచి ఉపశమనం కలిగించేందుకు పసుపు, వేడి నీళ్లు, సాధారణ పైపూత మందును వాడుతారు.

ఎఫ్‌జీఎం అనేది చాలా బాధాకర మైన విషయమని, ఈజిప్ట్‌కు చెందిన సినీ నిర్మాత, బ్లాగర్ ఒమ్నియా ఇబ్రహీం అన్నారు. ఒక ఐస్ ముక్కలా మారిపోతాం. ఎలాంటి భావాలూ ఉండవు. ప్రేమ అనే అనుభూతి ఉండదు. అన్నీ కోల్పోయినట్లుగా అనిపిస్తుంది అని ఈజిప్టుకు చెందిన సినీ నిర్మాత ఓమ్నియా ఇబ్రహీం చెప్పారు. ఓమ్నియా కూడా ఎఫ్‌జీఎం బాధితురాలే. అది జరిగిన తర్వాత మానసికంగా ఎంతగానో కుంగిపోయాను. లైంగికంగా కోరికలు నశించిపోయాయి. దాంతో, ఇక నేను సెక్స్‌కి పనికిరానేమో అని అనుకునేదాన్ని. ఆ బాధ నుంచి బయటపడేందుకు నాకు ఎన్నో ఏళ్లు పట్టింది అని ఓమ్నియా వివరించారు. మహిళల యుక్త వయసు మొత్తం పై కూడా ఇది మానసికంగా ప్రభావాన్ని చూపుతుందని, దీంతో వారు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటారని ఒమ్నియా చెప్పారు. శరీరమంటే సెక్స్, ఆ సెక్స్ అనేది పాపం అని నా కమ్యూనిటీ నేర్పించింది. మనసులో నా శరీరం ఒక శాపంగా మారిపోయింది అని ఒమ్నియా చెప్పారు. చాలా దేశాల్లో సున్తీ చేయడం చట్టవిరుద్ధం అయినప్పటికీ, ఆఫ్రికా, ఆసియా, మధ్య ప్రాచ్యలో చాలా ప్రాంతాల్లో దీన్ని చేపడుతూనే ఉన్నారు. సున్తీ చేయడం మామూలు విషయమేనని ఇంకా ఈ దేశాలు భావిస్తున్నాయి. కొన్ని దేశాలు దీనిని నేరంగా పరిగణిస్తున్నాయి. సున్తీ(ఎఫ్‌జీఎం) ఎన్ని రకాలు?, సున్తీల్లో నాలుగు రకాలు ఉంటాయి.టైప్ 1 : క్లిటోరిడెక్టమీ సున్నిత మైన క్లిటోరిస్‌ను, దాని చుట్టూ ఉన్న చర్మాన్ని పాక్షికంగా లేదా పూర్తిగా తొలగించడం.టైప్ 2: ఎక్సిషన్ క్లిటోరిస్‌ను పూర్తిగా లేదా పాక్షికంగా తొలగించడంతో పాటు, జననేంద్రియ లోపలి ముడుతల్లాంటి భాగాలను కూడా తొలగిస్తారు.టైప్ 3: ఇన్‌ఫిబ్యులేషన్ జననేంద్రియం లోపలి భాగంతో పాటు వెలుపలి భాగాన్ని కూడా పాక్షికంగా లేదా పూర్తిగా తొలగించి కుట్లు వేస్తారు. కుట్లు వేసేటప్పుడు చిన్న గ్యాప్ ను మాత్రమే ఉంచుతారు. ఈ విధానం తీవ్ర వేదనను, బాధను మిగల్చడమే కాకుండా, వ్యాధుల ప్రమాదాన్ని కూడా పెంచుతోంది. చిన్న గ్యాప్ తో యోనిని, మూత్రాశ్రయాన్ని మూసివేయడంతో, దాని నుంచే రుతుస్రావం, మూత్రం బయటికి వెళుతుంది. కొన్నిసార్లు ఇది చాలా చిన్నగా ఉండటం వల్ల, లైంగికంగా పాల్గొనేటప్పుడు లేదా పిల్లలకు జన్మనిచ్చేటప్పుడు దాన్ని కోయాల్సి వస్తుంది. ఇది తల్లికి, బిడ్డకు ప్రమాదకరంగా మారుతుంది.టైప్ 4: ఈ విధానం చాలా ప్రమాదకరం. జననేంద్రియాన్ని పొడవడం, కత్తిరించడం, గీరడం లాంటివి చేస్తారు. సున్తీ వల్ల లైంగికానందం ఉండదు. ఇన్‌ఫెక్షన్, వంధ్యత్వం వస్తాయి.

# రాత్రి లైట్ వేసుకుని పడుకుంటున్నారా?




మీకు రాత్రిపూట లైట్లు వెలిగించి నిద్రపోయే అలవాటు ఉందా? చీకటి అంటే భయంతోనో లేదా అజాగ్రత్తతోనో లైట్లు ఆర్పకుండా పడుకుంటున్నారా? అయితే మీరు ఆరోగ్యాన్ని ప్రమాదంలో పడేస్తున్నట్లే.. రాత్రిపూట వెలుతురులో నిద్రపోవడం వల్ల కేవలం నిద్రలేమి మాత్రమే కాదు.. ఊబకాయం, గుండె జబ్బులు, కొన్ని రకాల క్యాన్సర్లు కూడా వచ్చే ముప్పు ఉందని తాజా అధ్యయనాలు హెచ్చరిస్తున్నాయి. రోజంతా కష్టపడి పనిచేశాక.. హాయిగా నిద్రపోతేనే కదా రేపటి పనులకు శరీరం సిద్ధమయ్యేది.. కానీ చాలామంది రాత్రిపూట లైట్లు వెలిగించి నిద్రపోతుంటారు. చీకటి అంటే భయంతోనో లేదా భద్రతా కారణాలతోనో ఈ అలవాటును కొనసాగిస్తుంటారు. అయితే ఈ చిన్న అలవాటు మీ ప్రాణాల మీదకు తెస్తుందని మీకు తెలుసా..? రాత్రిపూట వెలుతురులో నిద్రపోవడం వల్ల ఊబకాయం నుంచి క్యాన్సర్ వరకు అనేక ముప్పులు ఉన్నాయని తాజా అధ్యయనాలు హెచ్చరిస్తున్నాయి. మంచి నిద్ర కేవలం విశ్రాంతి మాత్రమే కాదు.. అది ఆరోగ్యానికి పునాది. మనం నిద్రపోతున్నప్పుడే మన శరీరం, మనస్సు దెబ్బతిన్న కణాలను సరిచేసుకుంటాయి. సరిగ్గా నిద్ర లేకపోతే చిరాకు, మానసిక ఒత్తిడి కలగడమే కాకుండా.. దీర్ఘకాలంలో గుండె జబ్బులు, మధుమేహం, ఆందోళన వంటి తీవ్ర సమస్యలకు దారితీస్తుంది. మన శరీరంలో సిర్కాడియన్ రిథమ్ అనే ఒక సహజ గడియారం ఉంటుంది. చీకటి పడగానే మన శరీరం మెలటోనిన్ అనే హార్మోన్‌ను విడుదల చేస్తుంది. ఇది మనల్ని గాఢ నిద్రలోకి తీసుకెళ్తుంది. కానీ రాత్రిపూట ప్రకాశవంతమైన వైట్ లైట్లు లేదా మొబైల్ నుంచి వచ్చే బ్లూ లైట్ వల్ల ఈ హార్మోన్ ఉత్పత్తి ఆగిపోతుంది. ఫలితంగా నిద్ర నాణ్యత తగ్గి, హార్మోన్ల అసమతుల్యత ఏర్పడుతుంది. వెలుతురులో నిద్రించడం వల్ల శరీర మెటబాలిజం తగ్గి బరువు పెరుగుతారు. మాటిమాటికీ మేల్కొలుపు రావడం వల్ల నిద్రలేమి సమస్య వేధిస్తుంది. మెలటోనిన్ స్థాయిలు తగ్గడం వల్ల కొన్ని రకాల క్యాన్సర్లు వచ్చే ప్రమాదం ఉందని అధ్యయనాలు చెబుతున్నాయి.ఒకవేళ చీకటిలో నిద్రపోలేకపోతే.. మృదువైన పసుపు లేదా ఆరెంజ్ రంగు లైట్లను వాడండి. ఇవి నిద్రపై తక్కువ ప్రభావాన్ని చూపుతాయి. నేటి వేగవంతమైన జీవితంలో నిద్రను నిర్లక్ష్యం చేయకండి. రాత్రిపూట లైట్లు ఆర్పడం అనే ఒక చిన్న మార్పు మీ ఆరోగ్యాన్ని ఎంతో మెరుగుపరుస్తుంది.

# అరటిపండ్లు, ఖర్జూరం తక్షణ శక్తి కోసం ఏది తినాలి?



అలసటను వదిలించుకోవడానికి వ్యాయామం, త్వరగా శక్తిని పొందడానికి చాలా మంది అరటిపండ్లు లేదా ఖర్జూరాలు తీసుకుంటూ ఉంటారు. కానీ వీటిలో ఏది ఉత్తమమో, ఏ సమయంలో ఏది తినాలో తప్పక తెలుసుకోవాలి. తద్వారా మీరు రెట్టింపు ప్రయోజనాలను పొందవచ్చు. ఇటీవలి కాలంలో ప్రతి ఒక్కరిలో అలసట, బలహీనత ఎక్కువగా కనిపిస్తున్నాయి. ఈ సమస్య ఉదయం నిద్రలేచిన వెంటనే ప్రారంభమైతే.. మళ్లీ రాత్రి నిద్రపోయే వరకు ఉంటుంది. దీనికి అనేక కారణాలు ఉన్నప్పటికీ అటువంటి సమస్యల నుంచి బయటపడటానికి సులభమైన మార్గాన్ని నిపుణులు చెబుతున్నారు. అదేంటంటే.. ఈ అలసటను వదిలించుకోవడానికి వ్యాయామం, త్వరగా శక్తిని పొందడానికి చాలా మంది అరటిపండ్లు లేదా ఖర్జూరాలు తీసుకుంటూ ఉంటారు. కానీ వీటిలో ఏది ఉత్తమమో, ఏ సమయంలో ఏది తినాలో తప్పక తెలుసుకోవాలి. తద్వారా మీరు రెట్టింపు ప్రయోజనాలను పొందవచ్చు. ఒక అరటిపండులో దాదాపు 105 కేలరీలు ఉంటాయి. ఇందులో కార్బోహైడ్రేట్లు, పొటాషియం, విటమిన్ బి6, విటమిన్ సి పుష్కలంగా ఉంటాయి. అరటిపండ్లతో పోలిస్తే, ఖర్జూరం కేలరీలు ఎక్కువగా ఉంటాయి. కేవలం మూడు లేదా నాలుగు ఖర్జూరాలు తినడం వల్ల మీకు 90 నుంచి 120 కేలరీల శక్తి లభిస్తుంది. అంతే కాదు వాటిలో ఫైబర్, ఐరన్, మెగ్నీషియం కూడా పుష్కలంగా ఉంటాయి. ఎక్కువసేపు వ్యాయామం చేయాలనుకునేవారికి లేదా రోజంతా ఉత్సాహంగా పనిచేయాలనుకునే వారికి, అరటిపండ్లు మంచివి. వాటిలోని ఫైబర్ చక్కెరను నెమ్మదిగా రక్తంలోకి విడుదల చేస్తుంది. తద్వారా ఎక్కువ సమయం శక్తిని అందించడానికి సహాయపడుతుంది. వ్యాయామం తర్వాత అలసిపోయినా లేదా నీరసంగా అనిపించినా తక్షణ శక్తి కోసం ఖర్జూరం తినడం మంచిది. ఎందుకంటే వాటిలో అధిక మొత్తంలో సహజ చక్కెర ఉంటుంది. శరీరానికి వెంటనే గ్లూకోజ్‌ను అందిస్తుంది. అందుకే ఉపవాసం ఉన్నవారు ఖర్జూరాన్ని తినేందుకు ఇష్టపడతారు. కానీ డయాబెటిస్ ఉన్నవారు వీలైనంత వరకు ఖర్జూర వినియోగాన్ని నియంత్రించుకోవాలి. కండరాల తిమ్మిరితో బాధపడేవారు కూడా ఖర్జూరం తినవచ్చు. ఇందులో మెగ్నీషియం పుష్కలంగా ఉంటుంది. ఇది కండరాలు త్వరగా కోలుకోవడానికి సహాయపడుతుంది.

# గుండె సమస్యల్ని దూరం చేసే స్ట్రాబెర్రీస్



మనం రోజూ తీసుకునే పసుపు, మిరియాలు, ఆకుకూరలు, క్యారెట్స్, నెయ్యి, అరటిపండ్లు, పల్లీలు ఇవన్నీ కూడా మన అనారోగ్య సమస్యల్ని దూరం చేసి ఆరోగ్యాన్ని కాపాడేవే. అందుకోసమే, కచ్చితంగా వీటిని తీసుకోవాలి. అయితే, తీసుకున్నంత మాత్రాన అవి సరైన విధమైన రిజల్ట్ చూపిస్తుందని లేదు. ఎందుకంటే, అవి హెల్దీ ఫుడ్స్ అయినప్పటికీ వాటిని సరైన విధంగా తీసుకుంటేనే మనం అనుకున్న ఫలితాలని అందిస్తుంది. అందుకోసం ఏయే ఫుడ్స్‌ని ఎలా తీసుకోవాలో హెల్త్ కోచ్ మిరుణ ఇన్‌స్టాగ్రామ్ ద్వారా తెలియజేస్తున్నారు. పసుపు యాంటీ ఇన్‌ఫ్లమేటరీ గుణాలతో పాటు మరెన్నో పోషకాలు ఉంటాయి. అందుకే, దీనిని మన వంటల్లోనూ భాగం చేయడమే కాకుండా ఆయుర్వేదంలోనూ వాడుతుంటారు. అయితే, ఈ పసుపులోని గుణాలన్నింటిని అందుకోవాలంటే మాత్రం పసుపుని నల్ల మిరియాల పొడితో కలిపి తీసుకోవాలి. దీంతో పసుపులోని కర్కుమిన్ అనేది మన శరీరానికి చక్కగా అందుతుంది. ఇది పవర్‌ఫుల్ యాంటీ ఇన్‌ఫ్లమేటరీగా పనిచేసి జాయింట్ పెయిన్స్, కీళ్ళ నొప్పుల వంటివన్నీ దూరమవుతాయి. కాబట్టి, పసుపుని మనం తీసుకున్నప్పుడు అందులో కొద్దిగా మిరియాల పొడిని కలిపి తీసుకోండి. ఇలా తీసుకుంటే దాని పనితీరు 2వేల శాతం పెరుగుతుందట. దీని వల్ల బాడీలోని ఇన్‌ఫ్లమేషన్ తగ్గి నొప్పులు చాలా వరకూ దూరమవుతాయి. క్యారెట్స్ తింటే కళ్ళకి మంచిది. ఇంకా ఎన్నో లాభాలు. అయితే, వీటిని మనం హెల్దీ ఫ్యాట్స్‌తో కలిపి వండి తీసుకున్నప్పుడే ఆ బెనిఫిట్స్ మనకి లభిస్తాయి. అందుకోసం క్యారెట్స్‌ని మనం ఆలివ్ ఆయిల్, కొబ్బరినూనె, నెయ్యి వంటి హెల్దీ ఫ్యాట్స్‌తో కలిపి వండడం మంచిది. దీంతో క్యారెట్స్‌లోని బీటా కెరోటిన్ బాడీకి అందుతుంది. దీంతో కంటి చూపుకి హెల్ప్ అవ్వడమే కాకుండా చర్మం కూడా ఆరోగ్యంగా మారుతుంది. అరటిపండ్లు, పల్లీలు రెండూ మంచివే. అయితే, వీటిని విడివిడిగా తీసుకునే బదులు కలిపి తీసుకుంటే మంచిది. వీటి కాంబినేషన్ మంచి ప్రోటీన్ రిచ్‌గా మారుతుంది. ఎవరైతే బరువు పెరగాలనుకుంటారో అలాంటి వారు ఈ రెండింటిని కలిపి తీసుకుంటే మంచి రిజల్ట్ ఉంటుంది. అంతేకాకుండా, మజిల్స్ కూడా బాగా పెరుగుతాయి. అదే విధంగా, విటమిన్ సి కోసం ఉసిరిని మన డైట్‌లో యాడ్ చేస్తుంటారు. వీటిని నేరుగా అలానే తీసుకోవడం కంటే తేనెతో కలిపి తీసుకోవాలి. దీంతోపాటు, కొద్దిగా మిరియాల పొడి కలిపి చూడండి. అప్పుడు ఇది సూపర్‌ఫుడ్‌గా మారి బ్రెయిన్ ఫోకస్ పెరిగేలా చేస్తుంది. జ్ఞాపకశక్తిని కూడా పెంచుతుంది. స్ట్రాబెర్రీస్ తీసుకోవడం వల్ల మన బాడీకి యాంటీ ఆక్సిడెంట్స్ పుష్కలంగా అందుతాయి. అయితే, వాటిని నేరుగా తీసుకోవడం కంటే డార్క్ చాక్లెట్‌తో కలిపి తీసుకోవడం మంచిది. దీంతో మనకి యాంటీ ఆక్సిడెంట్స్, ఫ్లేవనాయిడ్స్ అంది బ్లడ్ ప్రెజర్ తగ్గుతుంది. దీంతో గుండె పనితీరు మెరుగ్గా మారుతుంది. కాబట్టి, ఎప్పుడైనా సరే డార్క్ చాక్లెట్‌ని స్ట్రాబెర్రీస్‌తో కలిపి తీసుకోండి. ఆపిల్స్ తీసుకుంటే డాక్టర్ దగ్గరికి వెళ్లాల్సిన అవసరం లేదంటారు. అయితే, అలా ఆపిల్స్‌ని ఊరికే తీసుకోకుండా వాటిపై కొద్దిగా దాల్చినచెక్కపొడి కలిపి తీసుకోండి. దీంతో ఇన్సులిన్ లెవల్స్ మెరుగ్గా మారతాయి. ఎవరైతే షుగర్‌తో బాధపడుతున్నారో వారికి ఈ టిప్ చాలా బాగా హెల్ప్ అవుతుంది. బెస్ట్ కాంబినేషన్‌లా పనిచేసి షుగర్‌ని కంట్రోల్ చేయడానికి హెల్ప్ చేస్తుంది.



నికితా శర్మ సొగసైన చీర లుక్ ఆన్‌లైన్‌లో హృదయాలను గెలుచుకుంది

# దేశభక్తి- వార్ డ్రామాలంటే జనాలకు ఎందుకు అంత పిచ్చి?

ఇటీవలి కాలంలో వరుస పెట్టి బార్డర్ వార్- దేశభక్తి నేపథ్య సినిమాలొస్తున్నాయి. ఎన్.ఐ.ఎ స్పై ఆపరేషన్ నేపథ్య సినిమాల ఉధృతి పెరిగింది. అలాగే యుద్ధభూమిలో విరోచిత పోరాటంలో మరణించిన వీర సైనికుల జీవితకథలు ప్రజల్ని ఎంతో ఉత్కంఠకు గురి చేస్తున్నాయి. ట్రెండ్ చూస్తుంటే దేశభక్తి సినిమాలకు మంచి టైమ్ వచ్చిందని అర్థవుతోంది.



విక్కీ కౌశల్- ఆదిత్యాధర్ జోడీ -యూరి -ది సర్జికల్ స్ట్రైక్స్-తో అసాధారణ విజయం అంటే ఎలా ఉంటుందో రుచి చూపించారు. దేశభక్తి, యుద్ధ తంత్ర నేపథ్యంపై తీసిన ఈ సినిమా బాక్సాఫీస్ వద్ద ఘనవిజయం సాధించడమే గాక దేశవిదేశాలలో చర్చనీయాంశమైంది. ఆ తర్వాత -స్కై ఫోర్స్- యుద్ధ విమానాలు, దేశం కోసం పోరాటంపై సినిమా చర్చల్లోకొచ్చింది.

ఇటీవలే రణ్ వీర్- ఆదిత్యాధర్ కాంబినేషన్ దేశభక్తి, స్పై ఆపరేషన్ నేపథ్యంలో రూపొందించిన -దురంధర్-తో రికార్డులు తిరగరాసారు. ఈ సినిమా 1000కోట్ల క్లబ్ లో చేరడమే గాక, చాలా రికార్డులను బ్రేక్ చేసి హిందీ సినిమాకి జవజీవాలను నింపింది. దీంతో దురంధర్ 2 పై ప్రజల్లో సర్వత్రా ఉత్కంఠ నెలకొంది.

ఇంతలోనే ఇప్పుడు బార్డర్ 2తో సన్నీడియోల్ బంపర్ హిట్టు కొట్టారు. ఈ సీనియర్ హీరో బాక్సాఫీస్ వద్ద అసాధారణ వసూళ్లను రాబడుతుంటే అందరూ నోరెళ్లబెడుతున్నారు. దీనికి కారణం దేశభక్తి నేపథ్యం, బార్డర్ మొదటి పార్ట్ తో ప్రజలకు ఉన్న ఎమోషనల్ కనెక్షన్. లేట్ ఏజ్ హీరో -బార్డర్ 2- ఏకంగా 400కోట్లు వసూలు చేయడం ఆశ్చర్యపరిచింది.

ఇదిలా ఉంటే, ప్రస్తుతం సల్మాన్ ఖాన్ ఎంచుకున్న గాల్వాన్ లోయ వార్ డ్రామా సర్వత్రా ఉత్కంఠను పెంచుతోంది. -బ్యాటిల్ ఆఫ్ గల్వాన్- పేరుతో రూపొందిస్తున్న ఈ సినిమాపైనా గొప్ప ఆసక్తి నెలకొంది. అపూర్వ లఖియా ఈ చిత్రానికి దర్శకత్వం వహిస్తున్నారు.

దేశభక్తులు, వారి బయోపిక్ లపై ఎల్లపుడూ ప్రజల్లో గొప్ప ఆసక్తి ఉంది. ట్రెండ్ చూస్తుంటే వార్ డ్రామాలు, దేశభక్తి సినిమాలపై ప్రజలకు విపరీతమైన ఆసక్తి ఉందని అర్థమవుతోంది.

**తెలుగులో లైట్ తీస్కున్నారా?**

కానీ తెలుగులో దేశభక్తి సినిమాలు కానీ, బార్డర్ నేపథ్య సినిమాలు కానీ ఇటీవల అంతగా తెరకెక్కడం లేదు. రాజమౌళి, సుకుమార్, సందీప్ వంగా లాంటి టాప్ డైరెక్టర్లు దేశభక్తి సినిమాలపై దృష్టి సారించలేదు. దేశభక్తి, వారియర్ బయోపిక్ ల పైనా దృష్టి సారించలేదు. ప్రస్తుత ట్రెండ్ ని గమనించడంలో తెలుగు దర్శకులు విఫలమయ్యారా? అనే సందేహాలున్నాయి.

**ఆరోజుల్లో మనోళ్లు తీసారు:**

నిజానికి 80లు, 90లలో దేశభక్తి, తీవ్రవాదం నేపథ్యంలో కొన్ని సినిమాలు టాలీవుడ్ లోను తెరకెక్కి విజయం సాధించాయి. ఇటీవలి కాలంలో ఇప్పుడున్న అగ్ర హీరోలు ఎవరూ దేశభక్తి, బార్డర్ వార్ నేపథ్య సినిమాలను అస్సలు టచ్ చేయలేదు. గూఢచారి, మేజర్ లాంటి సినిమాలతో నవతరం హీరో అడివి శేష్ చక్కటి ప్రయత్నం చేసి విజయం సాధించారు. శేష్ మాత్రమే టాలీవుడ్ నుంచి ఇలాంటి ప్రయత్నం చేయడం ద్వారా గట్స్ ఉన్న హీరో అని నిరూపించాడు. అందుకే అతడి నుంచి రాబోతున్న -గూఢచారి 2-పై గొప్ప ఉత్కంఠ నెలకొంది.

**ఆ సీక్వెల్ పైనే అందరి దృష్టి:**

తదుపరి రణ్ వీర్ సింగ్- ఆదిత్యా ధర్ జోడీ నుంచి రానున్న సీక్వెల్ మూవీ -దురంధర్ 2- పైనా అందరి దృష్టి కేంద్రీకృతమై ఉంది. దురంధర్ పరిశ్రమ రికార్డులను వేటాడింది. అంతకుమించి సీక్వెల్ కథతో వస్తున్న దురంధర్ 2 రికార్డులు తిరగరాస్తుందని అంచనా వేస్తున్నారు.

**ఎందుకు అంత పిచ్చి?**

దేశభక్తి సినిమాలపై ప్రజలకు అంత పిచ్చి ఎందుకు? అంటే ఎమోషనల్ కనెక్ట్ దీనికి కారణం. మన దేశం కోసం ప్రాణాలర్పించిన వీరుల కథలు విన్నప్పుడు ప్రతి భారతీయుడిలోనూ ఒక రకమైన గర్వం, భావోద్వేగం కలుగుతాయి. యూరి లాంటి యుద్ధ తంత్ర కథను తెరపై కళ్లకు కట్టినట్లు చూపించడంతో నేటి యువతకు ఈ జోనర్ బాగా నచ్చింది. భారీ యుద్ధ సన్నివేశాలు, ఉద్రేకం పెంచే డైలాగులు థియేటర్లలో ప్రేక్షకులకు ఒక గొప్ప అనుభూతిని ఇస్తాయి. నిజ జీవితంలో ఇంటెలిజెన్స్ ఆపరేషన్ లు ఎప్పుడూ ఆసక్తిని పెంచుతాయి. ఈ తరహా కథతో దురంధర్ కూడా అంతే ఉత్కంఠను పెంచింది.


**మనోళ్లు అటు చూస్తున్నారు:**

వార్ డ్రామాలు, దేశభక్తి సినిమాల పట్ల భారతీయులకు ఎప్పుడూ ఒక ప్రత్యేకమైన సెంటిమెంట్ ఉంటుంది. తాజాగా బాలీవుడ్ లో ఈ జానర్ బంపర్ హిట్లు కొడుతుంటే, టాలీవుడ్ దర్శకరచయితలు, ప్రముఖ నిర్మాతలు కూడా నిశితంగా వీటిని పరిశీలిస్తున్నట్టు తెలుస్తోంది. తమిళంలో అమరన్ లాంటి క్లాసిక్ (దేశభక్తి మూవీ) తో శివకార్తికేయన్ కి గొప్ప గుర్తింపు వచ్చింది. బాక్సాఫీస్ వద్ద భారీ విజయం సాధించింది ఈ చిత్రం. అలాంటి మంచి కథలు దొరికితే తెలుగులోను సినిమాలు తీసేందుకు కొందరు రెడీగా ఉన్నారు. కానీ ఇంకా దీనిపై సరైన అప్ డేట్ రాలేదు!



త్రిప్తి డిమ్రీ ఆరెంజ్ దుస్తులలో గ్రేస్‌ను ప్రసరిస్తుంది

# వారణాసి.. 'కుంభ' ఉద్దేశమేమిటి?



దర్శకధీరుడు రాజమౌళి తెరకెక్కిస్తున్న వారణాసి మూవీలో మాలీవుడ్ స్టార్ యాక్టర్ పృథ్వీరాజ్ సుకుమారన్ యాక్ట్ చేస్తున్న విషయం తెలిసిందే. వారణాసిలో ఆయన కుంభ రోల్ లో కనిపించనున్నారు. ఇప్పటికే పృథ్వీరాజ్ కు సంబంధించిన ఫస్ట్ లుక్ ను మేకర్స్ రిలీజ్ చేయగా.. అదిరిపోయే రెస్పాన్స్ వచ్చింది. ఆయన రోల్ పై బజ్ కూడా క్రియేట్ అయింది.అయితే వారణాసి టీమ్ తో ఓ ఇంటర్వ్యూలో పాల్గొని పృథ్వీరాజ్ సుకుమారన్ ఇంట్రెస్టింగ్ కామెంట్స్ చేశారు. తన కెరీర్ లో కుంభ పాత్ర.. విభిన్నమైన రోల్ గా చెప్పారు. ఎవరూ అంచనా వేయలేనిదని పేర్కొన్నారు. పూర్తిగా గ్రే షేడ్స్ తో తన క్యారెక్టర్ సాగుతుందని చెప్పిన ఆయన.. సినిమాలో ఎప్పుడు ఏం చేస్తానో ప్రేక్షకులు ఊహించలేని విధంగా జక్కన్న పాత్రను డిజైన్ చేసినట్లు వెల్లడించారు.ఆ తర్వాత.. వారణాసి కాకుండా కెరీర్ లో ఎక్కువగా నేర్పిన సినిమా ఏది అని హోస్ట్ అడిగిన ప్రశ్నకు పృథ్వీరాజ్ వెంటనే.. ది గోట్ లైఫ్ మూవీ అని ఆన్సర్ ఇచ్చారు. ఆ సినిమా తనకు ఎంతో ప్రత్యేకమని చెప్పిన ఆయన.. నటుడిగా చాలా నేర్పిందని చెప్పారు. అదే పలుమార్లు రిపీట్ చేసిన పృథ్వీరాజ్.. ఆ చిత్రం ప్రస్తుతం నెట్ ఫ్లిక్స్ లో స్ట్రీమింగ్ అవుతోందని ప్రస్తావించారు. దీంతో ఒక్కసారిగా ఆ సినిమాపై నెట్టింట చర్చ మొదలైంది.నిజానికి.. పృథ్వీరాజ్ కెరీర్ లోనే ది గోట్ లైఫ్ అత్యంత ప్రతిష్టాత్మక చిత్రమని చెప్పడంలో ఎలాంటి డౌట్ అక్కర్లేదు. బెన్నీ డానియల్ (బెన్యామిన్) రాసిన గోట్ డేస్ నవల ఆధారంగా ఆ సినిమా తెరకెక్కింది. ఉత్తమ దర్శకుడిగా నేషనల్ అవార్డు అందుకున్న బ్లెస్సీ దర్శకత్వం వహించారు. అయితే సినిమా కోసం పృథ్వీరాజ్ సుకుమారన్ చాలా కష్టపడ్డారు. ఏకంగా 16 ఏళ్ల పాటు దీని కోసం శ్రమించారు.సినిమాలో నజీబ్ రోల్ లో ఒదిగిపోవడం కోసం ఏకంగా 31 కిలోల బరువు తగ్గారు. 72 గంటల పాటు భోజనం లేకుండా కేవలం మంచినీళ్లు మాత్రమే తాగి ఆయన షూట్ లో పాల్గొన్నారు. 2009లో ప్రకటించిన ఆ ప్రాజెక్ట్ 2018లో షూటింగ్ ప్రారంభమై, 2024లో థియేటర్లలో విడుదలైంది. దాదాపు 16 ఏళ్ల ప్రయాణం తర్వాత ప్రేక్షకుల ముందుకు వచ్చింది.సర్వైవల్ థ్రిల్లర్ గా రూపొందిన బాక్సాఫీస్ వద్ద ఘన విజయం సాధించి మంచి కలెక్షన్లు సాధించింది. పృథ్వీరాజ్ కష్టానికి ఫలితం దక్కిందని చెప్పాలి. అనేక మంది ఆయన యాక్టింగ్ పై ప్రశంసలు కురిపించారు. ఇప్పుడు హాలీవుడ్ మీడియా వేదికగా ది గోట్ లైఫ్ ఓటీటీలో పృథ్వీరాజ్ ఉందని చెప్పడం గమనార్హం కొంతమంది నెటిజన్లు దాన్ని ట్రోల్ చేస్తూ ప్రమోషన్ అంటున్నా.. మరికొందరు మాత్రం ఆయన కష్టానికి ఇది తగిన గుర్తింపును ప్రస్తావించారని అంటున్నారు. ఏదేమైనా కుంభ ఉద్దేశ్యం ఆయనకే తెలియాలి.